RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

28 జనవరి 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:203



## 14 సవరణలతో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించిన: పార్లమెంటరీ సంయుక్త కమిటి



న్యూఢిల్లీ: జనవరి 27 ,14 సవరణలతో వక్ఫ్ సవరణ బిల్లు- ఆమోదించిన పార్లమెంటరీ సంయుక్త కమిటివక్ఫ్ సవరణ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ - జె పి సి పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా, 14 సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ ఛైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీలో ఎన్డీయే సభ్యులు సూచించిన మార్పులకు ఆమోదం లభించగా, విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి. ఫలితంగా ప్రతిపక్ష ఎంపీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీ పనిచేయలేదని విపక్ష సభ్యులు ఆరోపించారు. మొత్తంగా జేపీసీ సూచించిన 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. జనవరి 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం.వక్ఫ్ బిల్లును పరిశీలించిన పార్లమెంటరీ కమిటీ, ప్రస్తుతం ఉన్న "వినియోగదారుల ద్వారా వక్ఫ్" ఆస్తులు వివాదంలో లేకుంటే లేదా ప్రభుత్వ సౌకర్యం అయితే అలాగే ఉండాలని ప్రతిపాదించనుంది, ఎందుకంటే సోమవారం ప్యానెల్ బిజెపి సభ్యులు ప్రతిపాదించిన అన్ని సవరణలను ఆమోదించింది. ప్రతిపక్ష ఎంపీలు ప్రతిపాదించిన ఆ సవరణలను ఇది తోసిపుచ్చింది. ప్రస్తుత చట్టంలోని నిబంధనలను పునరుద్ధరించాలని కోరుతూ వక్ఫ్ (సవరణ) బిల్లులోని 44 నిబంధనలలో ప్రతిపక్ష ఎంపీలు సవరణలను ప్రతిపాదించారు మరియు కమిటీ తన నివేదికలో ప్రతిపాదించిన చట్టం బిల్లు యొక్క "క్రూరమైన" లక్షణాన్ని మరియు ముస్లింల మతపరమైన వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నాన్ని కొనసాగిస్తుందని పేర్కొన్నారు.సోమవారం బిజెపి ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశంలో ప్రతిపక్ష ఎంపీలు మరోసారి నిరసనలు వ్యక్తం చేశారు, వారు ఆయన ప్రజాస్వామ్య ప్రక్రియను "అణచివేస్తున్నారని" ఆరోపించారు. ప్యానెల్ బుధవారం తన నివేదికను ఆమోదించనుంది, కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె మరియు ఏఐఎంఐఎం వంటి ప్రతిపక్ష పార్టీల ఎంపీలు తమ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారని వర్గాలు తెలిపాయి. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నందున, అధికార బిజెపి నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) లోక్‌సభ మరియు రాజ్యసభ రెండింటిలోనూ మెజారిటీని కలిగి ఉన్నందున, సెషన్ మొదటి అర్ధభాగంలోనే బిల్లును ఆమోదించుకోగలదని వారు జోడించారు.

కమిటీ కార్యకలాపాలు "ఎగతాళి"గా తగ్గించబడ్డాయని మరియు "ఈ సమయానికి నివేదిక ఇప్పటికే సిద్ధంగా ఉంది" అని డిఎంకె ఎంపి ఎ రాజా ఆరోపించారు."పార్లమెంట్ ఆమోదం పొందిన తర్వాత డిఎంకె, నేనే, సుప్రీంకోర్టును ఆశ్రయించి కొత్త చట్టాన్ని కొట్టివేస్తాను" అని ఆయన అన్నారు.అయితే, పాల్ ఆరోపణలను తోసిపుచ్చారు మరియు ప్యానెల్ అన్ని సవరణలను ప్రజాస్వామ్య పద్ధతిలో పరిగణించిందనిచెప్పారు. మెజారిటీ అభిప్రాయం గెలిచిందని,ఆమోదించబడిన సవరణలు ప్రతిపాదిత చట్టాన్ని మెరుగ్గా మరియు మరింత ప్రభావవంతంగా మారుస్తాయనిఆయన అన్నారు. కమిటీ చేసిన మార్పులను కేంద్రం అంగీకరించాల్సి ఉంటుందని ఆయన గుర్తించారు. బిజెపి మరియు దాని మిత్రపక్షాలు మద్దతు ఇచ్చిన మరియు కమిటీ ఆమోదించిన ఇతర సవరణలలో 16 అనుకూలంగా మరియు 10 వ్యతిరేకంగా ఓట్లతో, ప్రభుత్వ ఆస్తిపై వివాదాలపై సంబంధిత జిల్లా కలెక్టర్‌కు విచారణను అప్పగించాలనే నిర్ణయం ఉందని వర్గాలు తెలిపాయి.బిజెపి ఎంపి బ్రిజ్ లాల్ ప్రతిపాదించిన ఆమోదించబడిన సవరణలో, చట్టం ప్రకారం, విచారణ నిర్వహించడానికి "రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా కలెక్టర్ స్థాయి కంటే ఎక్కువ అధికారిని నియమించవచ్చు" అని పేర్కొంది. కలెక్టర్‌కు ఇచ్చిన అధికారంపై అనేక ముస్లిం సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేశాయి, ఆయన రెవెన్యూ రికార్డుల అధిపతి కూడా అని మరియు ఆయన చేసే ఏదైనా విచారణ నిష్పాక్షికంగా ఉండకపోవచ్చు, ఎందుకంటే ఆయన తన సొంత కార్యాలయం వాదన ప్రకారం వెళ్తారు.

బిల్లు "వినియోగదారుడి ద్వారా వక్ఫ్" అనే భావనను తొలగిస్తుంది, ఇక్కడ ఆస్తులను మతపరమైన ప్రయోజనాల కోసం వాటి దీర్ఘకాలిక ఉపయోగం ఆధారంగా మాత్రమే వక్ఫ్‌గా పరిగణించవచ్చు, బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ప్రతిపాదించిన మరియు ప్యానెల్ ఆమోదించిన ఒక సవరణ అటువంటి ప్రస్తుత సౌకర్యాలకు కొన్ని అనుమతులను ఇచ్చింది. "వినియోగదారుడి ద్వారా వక్ఫ్" వక్ఫ్ ఆస్తులుగా మిగిలిపోతుంది, ఇవి వివాదంలో ఉన్నప్పుడు లేదా ప్రభుత్వ సౌకర్యాలు అయినప్పుడు తప్ప, అది పేర్కొంది. అయితే, కొత్త చట్టం అమల్లోకి రాకముందే అటువంటి ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేయాలని సవరణ స్పష్టం చేస్తోందని ఆ వర్గాలు తెలిపాయి.కనీసం ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరిస్తున్న వ్యక్తి మాత్రమే వక్ఫ్‌ను ప్రకటించవచ్చని బిల్లు పేర్కొంటుండగా, ఇస్లామిక్ చట్టం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా అంకితం చేయబడిన ఆస్తులను ఇది సూచిస్తుంది, ప్యానెల్ ఆమోదించిన సవరణ ప్రకారం, అటువంటి వ్యక్తి ఐదు సంవత్సరాలు తాను ఆ మతాన్ని ఆచరిస్తున్నట్లు చూపించాలి లేదా ప్రదర్శించాలి అని వర్గాలు తెలిపాయి.ప్రస్తుత చట్టం ప్రకారం నమోదు చేసుకున్న ప్రతి వక్ఫ్ ప్రతిపాదిత చట్టం అమల్లోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలోపు దాని వెబ్‌సైట్‌లో ఆస్తి వివరాలను ప్రకటించడాన్ని బిల్లు తప్పనిసరి చేయడంతో, ఆమోదించబడిన మరొక సవరణ ఇప్పుడు రాష్ట్రంలోని వక్ఫ్ ట్రిబ్యునల్‌ను సంతృప్తి పరచడానికి లోబడి "ముతవల్లి (కేర్‌టేకర్)"కి వ్యవధిని పొడిగించే అధికారాన్ని ఇస్తుంది.బిజెపి ఎంపి సంజయ్ జైస్వాల్ ప్రతిపాదించి, కమిటీ ఆమోదించిన సవరణ ప్రకారం, ముస్లిం చట్టం మరియు న్యాయ శాస్త్రంపై పరిజ్ఞానం ఉన్న ఒక వ్యక్తిని అటువంటి ట్రిబ్యునల్‌లలో సభ్యుడిగా చేర్చాలని కోరుతున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. "ప్రతిదీ ముందే నిర్ణయించినదే. మాకు ఏమీ చెప్పడానికి అనుమతి లేదు. ఎటువంటి నియమాలు మరియు విధానాలను పాటించలేదు. సవరణలను ఒక్కో నిబంధనగా చర్చించాలనుకున్నాము కానీ అనుమతించలేదు. ఛైర్‌పర్సన్ సవరణలను ప్రతిపాదించి, మా అంశాలను వినకుండానే వాటిని ప్రకటించారు. ఇది ప్రజాస్వామ్యానికి చెడ్డ రోజు" అని పాల్‌ను విమర్శిస్తూ టిఎంసి ఎంపి కళ్యాణ్ బెనర్జీ అన్నారు.

మొత్తం మీద, కమిటీ సభ్యులు వందలాది సవరణలను ప్రతిపాదించారు. సవరణలను ఏకీకృతం చేసి, ప్యానెల్ వాటిని చేపట్టే ముందు వారు సూచించిన నిబంధనలకు అనుసంధానించారు.

## అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి తుమ్మల నాగేశ్వర రావు

**అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి**

**ఖమ్మం లోని 15వ డివిజన్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం ప్రతినిధి జనవరి 27 (ప్రజాబలం) ఖమ్మం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు సోమవారం మంత్రి, ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్లీపురం ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి ధంసలాపురం వరకు చేపట్టిన 3 రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు 15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించా లని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా పథకాలు ప్రారంభించామని అన్నారు పేద ప్రజలకు సంబంధించిన పథకాలు పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో అసలైన అర్హులకు పథకాలు చేరాలని, ఎవరైనా అనర్హులు పథకాలకు ఎంపికైతే అధికారులకు సంపూర్ణ సమాచారం అందించాలని మంత్రి సూచించారు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 40 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయం చేయని భూములకు సహాయం తొలగించాలని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. అనర్హులకు పథకాలు చేరితే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 25 వేల కోట్లు కావాలని, రైతు భరోసా క్రింద 10 వేల కోట్లు ఇస్తున్నామని, రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టామని, అక్కడ ప్లాస్టిక్ నిషేధమని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు కరుణ, కమర్తపు మురళి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## వాస్తవ కథనాలతో ప్రజలకు చేరువ కావాలి

**ప్రజాబలం క్యాలెండర్ ఆవిష్కరణ**

**మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్**



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 27 :వాస్తవ కథనాలతో పత్రికలు ప్రజలకు చేరువ కావాలని మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రజాబలం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాబలం పత్రిక వాస్తవ కథనాలను అందిస్తూ అనతి కాలంలోనే ప్రజలకు చేరువ కావడం సంతోషమని ఆయన అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి దిక్సూచి కావాలన్నారు. పాఠకులు మెచ్చే విధంగా ప్రజాబలం పత్రిక కొనసాగుతుందని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రజాబలం యాజమాన్యాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాలరావు, కార్యవర్గ సభ్యులు రాజిరెడ్డి, పాత్రికేయుడు రాయమల్లు పాల్గొన్నారు.

**విలేఖరులు కావలెను**

ప్రజాబలం దినపత్రికకు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో 119 అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

బ్యూరోచీఫ్ ఎ.శ్రీనివాస్ 9848384973

ప్రజాబలం దినపత్రిక కార్యాలయం రామ్‌నగర్ హైదరాబాద్.

# ప్రజాబలం

## 28 జనవరి 2025 మంగళవారం


## అరుణోదయం వైపు అడుగులు

అభివృద్ధి చెందిన దేశమైన ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో వామపక్ష గ్రూపు అతిపెద్ద సమూహంగా ఎన్నికైంది. భారతదేశం చుట్టూ కొత్తగాలి వీస్తోంది. బంగ్లాదేశ్‌లో ప్రజావ్యతిరేక పాలకులను ప్రజలు దేశం నుంచే తరిమేశారు. ఉద్యమాలతో అట్టుడికిన శ్రీలంక ఎర్రజెండాకు పట్టం కట్టింది. దశాబ్దకాలానికి పైగా నేపాల్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వం నడుస్తున్నది. దక్షిణ అమెరికా పరిణామాలు తెలిసినవే. అంతర్జాతీయ వాణిజ్యంలో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉన్న అమెరికాను దాటి చైనా మొదటి స్థానంలో నిలిచింది. ఈ గాలుల ప్రభావం భారత దేశం మీద పడకుండా ఉంటుందా? అనే ఆందోళన పాలకవర్గాల్లో మొదలైంది. అందుకేనేమో ప్రశ్నించే ప్రజల ఆందోళనల పట్ల అసహనం ప్రదర్శిస్తున్నారు. పదకొండేండ్లుగా కేంద్రంలో బీజేపీ పాలన చూస్తున్నారు జనం. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చూసిన ప్రజలు ఏడాదిగా మరోసారి గమనిస్తున్నారు. తొమ్మిదిన్నరేండ్లు బీఆర్‌ఎస్ పాలనను రుచి చూశారు. జెండాల రంగులు, పార్టీల పేర్లు వేరైనా విధానాలొక్కటే కదా! తెలుగురాష్ట్రాల్లో ఎర్రజెండా వారసత్వం ఇంకా ప్రజలు మరచిపోలేదు. తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే అటు ఆంధ్ర ప్రాంతం లోగానీ, ఇటు తెలంగాణ అసెంబ్లీలో గానీ కమ్యూనిస్టులకు గణనీయమైన సంఖ్యలో పట్టంగట్టారు. అటు జాతీయోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర, ఇటు తెలంగాణలో దొరల పాలనకు, రాచరికానికి వ్యతిరేకంగా రైతాంగ తిరుగుబాటు ఇందుకు పునాదులు వేసింది. ఈ పోరాటాల్లో ఇరువైపులా సరిహద్దు జిల్లాల ప్రజల పరస్పర సహకారం చరిత్రలో మరవలేనిది. పాలకవర్గాలు కూడా ఇది మర్చిపోరు కదా. అందుకే వారి మదిలో ఏదో ఒక మూల ఆందోళన వెన్నాడుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జరగబోతున్నాయి. గత అర్థ శతాబ్ద కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో గానీ, ప్రస్తుత తెలంగాణలో గానీ ఆర్థిక, సామాజిక, రాజకీయ మార్పులు అనేకం జరిగాయి. పెట్టుబడిదారీ విధానం బలపడింది. వ్యాపార ధోరణులు విస్తరించాయి. సరళీకృత ఆర్థిక విధానాలు వీటిని మరింత వేగవంతం చేశాయి. ఫలితంగా సమాజంలో విలువల వలువలూడుతున్నాయి. వీటి ప్రభావం అన్ని రంగాలను ఆవహిస్తున్నది. కమ్యూనిస్టేతర పార్టీల ప్రభావాలు, పార్లమెంటరీ భ్రమలు ఎర్రజెండా శ్రేణుల మీద కూడా ఎంతోకొంత ప్రభావం చూపుతున్నాయి. అందుకే కమ్యూనిస్టు శ్రేణులు పోరాటాల్లో అగ్రభాగాన ఉన్నప్పటికీ రాజకీయ క్షేత్రంలో బలహీనపడ్డారు. ఎన్నికల్లో ఉన్నత లక్ష్యాల కోసం కమ్యూనిస్టులు కృషి చేసినప్పటికీ వారితో కలిసి పోటీ చేసిన ఇతర పార్టీలకు మాత్రం చిత్తశుద్ధి లేదు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వామపక్షాల ప్రతిష్టను వాడుకోవడమే తప్ప పొత్తుధర్మం పాటించలేదు. ఇది వారి సహజ వర్గనైజం. వామపక్షాల బాధ్యతాయుత ఎత్తుగడలు, ఇతర పార్టీల బాధ్యతా రహిత కుయు క్తుల మధ్య ప్రజల్లో కొంత గందరగోళం నెలకొన్నది. ఆమేరకు వామపక్షాలకు నష్టం కూడా జరిగింది. సరళీకృత విధానాల నేపథ్యంలో ఓటు, సీటు, పదవి అన్నీ సరుకులుగా మారాయి. అవినీతి అన్ని రంగాలను ఆవహించింది. పార్టీ ఫిరాయింపులకు గౌరవస్థానం దక్కింది. వామపక్ష శ్రేణులకు ఈ పరిణామాలు కొత్త సవాలును విసురుతున్నాయి. ఎర్రజెండా పోరుబాట, సుందరయ్య స్ఫూర్తి వామపక్ష శ్రేణులకు కొత్త దారులు చూపుతున్నాయి.కేంద్రంలో మోడీ సర్కార్ గానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ గానీ, నిన్నటిదాకా పాలించిన బీఆర్‌ఎస్ గానీ అవకాశవాదంతో పోటీపడుతున్నారు. ఏడాది కాలంగా లిక్కర్ కేసు, కాళేశ్వరం, ఫోన్‌ట్యాపింగ్, ఫార్ములా ఇ-రేస్‌ల పేరుతో ఆరోపణలు, ప్రత్యారోపణలే తప్ప ప్రజాసమస్యలు వీరికి పట్టవు. మూసీప్రక్షాళన, హైడ్రా సమస్యలూ అంతే. వికారాబాద్‌లో రాడార్ ఏర్పాటు విషయంలో ఈ మూడు పార్టీలదీ ఒకే దారి. పర్యావరణానికి ప్రమాదం లేని ప్రాంతంలో ఏర్పాటు చేయాలన్న వామపక్షాలు, పర్యావరణవేత్తల సూచనలను ఈ మూడు పార్టీలూ ఖాతరు చేయలేదు. ప్రజా సమస్యలు వీరెవరికీ పట్టవు. వీరిమూలాలు ఒక్కటే కావటమే ఇందుకు కారణం. కంపెనీల్లో వీరికి నచ్చని మాట కనీస వేతనాలు. యజమానులకు ఇష్టం ఉండదు కదా. వ్యవసాయ కార్మికులు, కౌలురైతుల మాటలంటేనే వీరికి గిట్టదు. అసైన్డ్ భూములు వీరికి ఇష్టమైన భోజనం. వీరి దృష్టిలో కార్మిక చట్టాలు, శ్రామికుల హక్కులు అభివృద్ధికి ఆటంకాలు. సింగరేణి బొగ్గుబ్లాకులు, ఆర్టీసీలో విద్యుత్తు బస్సులు పెట్టుబడిదారులకు నైవేద్యం పెట్టగల ఇష్టమైన భక్తులు వీరు. పెట్టుబడి పాదాల దగ్గర పూజారి ఎవరన్నదే వీరి తగాదా. రాజకీయరంగంలో ఇది కుర్చీల కొట్లాట.

బడాబాబుల ప్రయోజనాలకు అంకితమైన ఈ పార్టీలు ఓట్లకోసం మాత్రం పేదలను మభ్యపెడుతున్నాయి. ఈ ప్రయత్నాల నుంచే ఓట్ల పథకాలు ఆవిర్భవి స్తున్నాయి. సంక్షేమ జపంలో పోటీ పడుతున్నాయి.పెరుగుతున్న ధరలు, మారుతున్న జీవితా వసరాలతో సరిపడని ఆదాయం జనాల్ని సతమతం చేస్తున్నా యి. సంక్షేమ పథకాల పేరుతో విసిరిన ఓట్ల పథకాలు పేదలకు కొంత ఊరటనిస్తున్నాయి. అందుకే ఆకర్షితులవుతున్నారు. ఈ బలహీనతే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ లాంటి పార్టీలకు బలం చేకూర్చుతున్నది. తక్షణం ఊరటనిచ్చే పథకాలను వెదజల్లి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే వాగ్దానాలకు మాత్రం వీరు మొండిచేయి చూపుతున్నారు. బీఆర్‌ఎస్ పాలనలో దళితులకు మూడెకరాల భూమి, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీ, పోడు భూములపై హక్కులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు లాంటి వాగ్దానాలు అటకెక్కాయి. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఆరు గ్యారంటీలలో మౌలికమైన వాగ్దానాలన్నీ మరుగున పడుతున్నాయి. ఖాళీ పోస్టుల భర్తీలు, ఇండ్లస్థలాలు, సాగుభూములు, కౌలురైతులు వంటి మాటలు పాలకుల నోట రావడంలేదు. బీఆర్‌ఎస్ పాలనలో పాలకులను అహంభావం ఆవరించింది. హక్కులంటే ఆగ్రహం కలిగించింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారంటీగా చెప్పుకున్న కాంగ్రెస్ పాలకులు బీఆర్‌ఎస్ చెప్పుల్లోనే అడుగులు పెట్టారు. రాజదండం తెచ్చి పార్లమెంటులో పెట్టిన కేంద్ర పాలకులకు రాచరికాలంటే ముద్దు. ప్రజాస్వామ్యం వారి దృష్టిలో పెనుముప్పు. హక్కులడిగినవారంతా వారి భాషలో దేశద్రోహులు. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలన్న తేడాలేదు. కేంద్ర ప్రభుత్వమా, రాష్ట్ర ప్రభుత్వమా అన్న వ్యత్యాసం లేదు. పెట్టుబడిదారులు, ఫామ్‌హౌస్ యజ మానుల పట్ల ప్రేమ, ప్రజల హక్కుల పట్ల అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు అండగా నిలుస్తున్న వామపక్షాల పట్ల చిర్రుబుర్రులాడుతున్నారు. జనంలో పెరుగుతున్న అసంతృప్తిని పక్కదారులు పట్టించేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు. ఇందులో బీజేపీది అందెవేసిన చెయ్యి. ఎన్నికలకు ముందు రజాకార్, కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ పేర్లతో సినిమాల ద్వారా ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టారు. రాముడిని, రామాలయాన్ని రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకున్నారు. మెజారిటీ మతస్తులను ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు ప్రయత్నించారు. తర్వాత కూడా సమ్మక్క సారలమ్మ జాతర, జైనూరు, ఉట్నూరు ఘటనలు, సికింద్రాబాద్ ఉప్పుగూడ సంఘటనలను కూడా ఇందుకోసమే వాడుకునేందుకు ప్రయత్నించారు. బక్రీద్ పండుగ రోజున మైనారిటీల మీద దాడులకు తెగబడ్డారు. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గానీ, బీఆర్‌ఎస్ నాయకత్వం గానీ బీజేపీ కుయుక్తులను ఖండించలేదు. లౌకిక విలువల కోసం ప్రజలను సమాయత్తం చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం శాంతి భద్రతల సమస్యగా మాత్రమే పరిగణించింది. ఒకవైపు బీజేపీ, ఎంఐఎం లాంటి పార్టీలు మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుంటే కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు మాత్రం అవకాశ వాదం ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి కీలకమైన సందర్భాల్లో లౌకిక విలువల కోసం, ప్రజాస్వామ్యం కోసం నికరంగా నిలబడ్డది కేవలం వామపక్షాలే.

ప్రజా సమస్యల పరి ష్కారం కోసం నిరంతరం పోరుబాటలో ఉన్నది ఎర్ర జెండా. ప్రజలను సమీకరించి ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నది కమ్యూనిస్టులు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందుంచుతున్నారు. విద్యా, వైద్యం వ్యాపారమయం కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ధరాభారం నుంచి ప్రజలను కాపాడేందుకు మార్గం చూపుతున్నారు. వ్యవసాయ సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట మార్గాలు పాలకుల ముందుంచుతున్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతాంగ సమస్యల పట్ల శాస్త్రీయ దృక్పథం ప్రదర్శిస్తున్నారు. సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రాధాన్యతను నొక్కి చెపుతున్నది కేవలం వామపక్షాలే.

## బత్తుల మధుకర్ జ్ఞాపకార్థం నోట్ బుక్స్ పంపిణీ ప్రేమతో తమ్ముడు బత్తుల వంశీ




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 27 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలోని కొత్త కొమ్ముగూడెం గ్రామంలోని ఈ మధ్యకాలంలో మరణించిన బత్తుల మధుకర్ జ్ఞాపకార్థం నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రేమతో తమ్ముడు బత్తుల150 మందికి నోట్ బుక్ సెట్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.దండేపల్లిలోని కొర్విచెల్మ,లక్షెట్టిపేట మండలంలోని దౌడేపల్లి,పాత కొమ్ముగూడెం, చల్లంపేట,తలమాల పరిధిలలోని ప్రైమరీ స్కూల్ మరియు హై స్కూల్ పిల్లలకు అందరికీ బత్తుల మధుకర్ జ్ఞాపకార్థం నోట్బుక్ సెట్స్ 600 నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మిత్రబృందం కలిసి పంచడం జరిగింది.

## స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ మీట్ కి వెళ్తున్న నిర్మల్ జిల్లా క్రీడాకారుల్ని ఉచ్చహ పరిచి అభినందిస్తున్న జిల్లా ఎస్పీ



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..**ఇటీవల నిర్మల్ జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ క్రీడలోని పోలీస్ క్రీడాకారులను జోనల్ సెలక్షన్ కు పంపి బాసర జోనల్లో సెలెక్ట్ అయ్యి ఇప్పుడు కరీంనగర్లో జరగబోయే తెలంగాణ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ మీట్ కొరకు నిర్మల జిల్లా పోలీస్ సిబ్బంది నుంచి 16 మంది వివిధ విభాగాల్లో సెలెక్ట్ అయ్యారు వారిని ఈ రోజు ఉదయం జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ గారు ఉస్సహ పరిచి అభినందించి అటల్లో ముందుండాలని స్టేట్ మీట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తప్పని సరిగా మెడల్ వచ్చే విధంగా ఆడి ఆల్ ఇండియా లెవల్ కి కూడా సెలెక్ట్ కావాలని ఉస్సహ పరిచారు.వారు ఈ రోజు కరీంనగర్ కి బయలు దేరి జనవరి 28 నుండి ఫిబ్రవరి 01 వరకు అక్కడ తెలంగాణ స్పోర్ట్స్ మీట్ పాటిస్పేటు కావటానికి వెళ్తున్నారు.ఇట్టి 16 మంది క్రీడాకారులని నిర్మల్ జిల్లా ఎస్పీ తో పాటు అడ్లిషన్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి మరియు ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్ కూడా స్పోర్ట్స్ టీమ్ పోలీస్ సిబ్బందిని అభినందించి పంపించారు

## ప్రమాదవశాత్తు గాయపడిన జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 27**ప్రమాదవశాత్తు గాయపడి క్షతగాత్రునిగా మిగిలిన పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాత్పల్లి గ్రామానికి చెందిన బందేల రాజశేఖర్ (మనం దినపత్రిక పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ )ఈనెల 4వ తారీఖు నా విధులు నిర్వర్తించుటకు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోకి వెళుతుండగా తన ద్విచక్ర వాహనం నుండి క్రిందపడి తీవ్ర గాయాలు అవడంతో శస్త్ర చికిత్స ద్వారావైద్యులు ఆయన కుడి కాలు తొలగించారు .విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు సొడమల్ల యోహాన్,ఏబూసి సంపత్, ఆధ్వర్యంలో రాజశేఖర్, కుటుంబానికి ఆదివారం రోజున ఆర్థిక సహాయాన్ని అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు .ఆ తర్వాత ఎస్ ఆర్ కే డైరీ చైర్మన్ బండారి మారుతి కూడా తమ సంస్థ ద్వారా గాయపడిన జర్నలిస్టు కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు .ఫోన్ ద్వారా క్షతగాత్రుడిని పరామర్శించిన మారుతి మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ జర్నలిస్టుకు ఏ ఆపద ఎదురైన అందుబాటులో ఉండి ఆదుకుంటానని హామీని ఇచ్చారు.అనంతరం టిడబ్ల్యు జెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండి తోడ్పాటు అందించాలని అలాగే జర్నలిస్టు సంఘాలు కూడా శక్తి వంచన లేకుండా ఆర్థిక సహాయాన్ని అందించి చేయూతనివ్వాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతోపాటు జాయింట్ సెక్రటరీ ఖాజా ఖాన్ సంఘం సభ్యులు వలిపిరెడ్డి శ్రీనివాస్, ఎండీ రఫీక్,రచ్చ రవి కృష్ణ, లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్మల్ పురపాలక ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..**నిర్మల్ మున్సిపల్ ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ఆయన మాట్లాడుతూ,నిర్మల్ మున్సిపాలిటిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సహకరించాలన్నారు. పారిశు ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, నిర్మల్ మున్సిపాలిటీను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సమయానికి అన్ని రకాల పన్నుల వసూలును పూర్తి చేయాలని అన్నారు. నిర్మల్ మున్సిపాలిటీకి ప్రగతికి సంబంధించి నివేదికలను ఎప్పటికప్పుడు తమకు అందజేయాలని తెలిపారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఇటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ హరిభువన్, పట్టణ ప్రణాళిక అధికారి హరీష్,ఆర్వో అనూఫ్,మెప్మా పీడీ సుభాష్,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు

## లక్షల డప్పులు వేల గొంతులు విజయవంతం చేయాలి

### ఫిబ్రవరి 3 న చెన్నూరుకు మంద కృష్ణ మాదిగ
### మాజీ ఎమ్మెల్యే మంచిర్యాల ఇన్చార్జ్ కాశీపేట లింగయ్య



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 27:** రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని మాదిగలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే మంచిర్యాల ఇన్చార్జ్ కాసిపేట లింగయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 3 న చెన్నూరులో పర్యటించనున్నారని చెప్పారు. ఏబిసిడి వర్గీకరణకు అడ్డుపడుతున్న చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరులోనే సమాయత్త సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చెన్నూరులో జరిగే సన్నాహక సమావేశానికి మాదిగ బాంధవులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంతెన సంపత్, రేగుంట చంద్రశేఖర్, తుంగపిండి శంకర్, జీడి సారంగం, చిలుముల రాజ్ కుమార్, శనిగారపు కుమార్, కంబాల రాజనర్సు, దాసరి రాజనర్సు, విరుగురాళ్ల వెంకన్న, మంతెన సుమన్, వేల్పుల కిరణ్, మిట్టపల్లి బాబు, ములకల రాజేంద్రప్రసాద్, ములకల రమేష్, బచ్చలి భీమయ్య, గొల్లపల్లి ఓదెలు, సప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డా.వేణుగోపాల కృష్ణ కి ఉత్తమ పురస్కారం



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** ప్రముఖ వైద్యులు డా. వేణుగోపాలకృష్ణ కి 76 వ గణతంత్ర దినోత్సవ. ఉత్తమ పురస్కారం లభించింది.ఆదిలాబాద్ వైద్యాధికారి గా ఖానాపూర్,ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రు ల సూపరింటె %శీ%డెంట్ గా ఉత్తమ సేవలందించి,ఇదివరకే 30 కి పైగా ప్రశంస పత్రాలు పొందారు.డా.వేణుగోపాలకృష్ణ జాతీయ రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. ఉత్తమ కళాకారునిగా ప్రేమ తో నాన్న లఘు చిత్రానికి నంది పురస్కారం అందుకున్నారు. చిత్రానికి ఇప్పుడు 56 సార్లు రక్తదానం చేసినందుకు డా.వేణుగోపాలకృష్ణ కి ఈసారి ఉత్తమ పురస్కారం లభించింది.జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష్ అభినవ్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,కిషోర్, ఏ ఎస్ పి.ఉపేందర్ రెడ్డి ల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు డా.వేణుగోపాలకృష్ణ

# దళిత సాహిత్యోద్యమ రథసారథి

పత్రికా పాఠకులకు సుపరిచితులు డాక్టర్ ఎండ్లూరి సుధాకర్. జీవితాంతం నిజాయితీ బాట లోనే నడిచారు. నిబద్ధతకు మారుపేరు గా నిలిచారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం మూర్తీభవించిన వ్యక్తిత్వం సుధాకర్ కే సొంతం. ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జనవరి 21, 1959 న నిజామాబాద్ లోని పాముల బస్తిలో తన అమ్మమ్మ గారి ఇంట్లో జన్మించారు. కేంద్ర సాహిత్య అకాడమీ జ్యూరీ సభ్యులు, తెలుగు సలహా మండలి సభ్యు లు, తెలుగు అకాడమీ సభ్యు లు, ప్రసిద్ధ హిందీ, ఉర్దూ పద్యాల, లఘు చిత్రాల అనువాదకులు. హైదరాబాద్ విశ్వ విద్యా లయం తెలుగు విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ గా పని చేశారు. ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జనవరి 21, 1959 లో నిజామాబాద్ లోని పాముల బస్తిలో దేవయ్య, శాంతా బాయిలకు ప్రథమ సంతానంగా జన్మించారు. హైదరాబాద్ వీధి బడిలో ప్రారంభమైన చదువు విశ్వవిద్యాలయం వరకు హైదరా బాద్ లోనే సాగింది. నల్లకుంట ప్రాచ్య కళాశాలలో ఓరియంటల్ విద్య, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎం .ఏ . ఎం.ఫిల్, పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం లో పిహెచ్ .డి చేసారు. ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి విశ్వవిద్యా లయ ఆచార్య స్థాయికి చేరు కున్నారు. 1985 నుంచి 1990 వరకు సికింద్రాబాద్ లోని వెస్లీ బాయ్స్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ గా ఉద్యోగం చేసారు.1990 అక్టోబరు 6 వ తేది నుంచి వివిధ పదవుల్ని నిర్వ హించారు. 2004 సం.నుంచి 2011 సం.వరకు తెలుగు విశ్వ విద్యాలయం ప్రచు రించే 'వాఙ్మయి' సాహిత్య పత్రికకి సహాయ సంపాదకుడిగా, సంపాదకుడిగా వ్యవహరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసోసి యేట్ ప్రొఫెసర్ గా, ప్రొఫెసర్ గా ఆధునిక శాఖాధిపతిగా, (1994 నుంచి 2012 వరకు) పదవుల్ని నిర్వహించారు. 2009, సెప్టెంబరు 5వ తేదీ నుంచి రాజమండ్రి సాహి త్య పీఠానికి ఆచార్యులుగా, డీన్ గా బాధ్యతలు నిర్వహించారు. జూలై 2002లో అమెరికా తెలుగు అసోసియేషన్‌లో జరిగిన పలు సాహిత్య సభల్లో ప్రసంగించారు. 2011, డిసెంబర్ 8,9,10 తేదీలలో మారిషస్ లో ప్రపంచ తెలుగు సదస్సులో పాల్గొన్నారు. మే 2017లో అమెరికాలోని న్యూజెర్సీ సిటీలో సిలికాన్ ఆంధ్రా ద్వారా మనబడి కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. తెలుగు దళిత కవిత్వంలో తనదైన ముద్ర వేసుకున్న ఎండ్లూరి...వర్తమానం, కొత్త గబ్బిలం, నా అక్షరమే నా ఆయుధం, మల్లెమొగ్గల గొడుగు, నల్లద్రాక్ష పందిరి, వర్గీకరణీయం, గోసంగి, కథానాయకుడు జాషువా, తెలి వెన్నెల, తదితర రచనలు గావించి, తెలుగు సాహితీ క్షేత్రంలో తమదైన స్థానాన్ని పదిల పరచు కొన్నారు. నేటికి ఆయనను అనుకరిస్తూ, అనుసరిస్తూ ఆయన బాటలో పయనిస్తున్న వారు ఎందరో కవులు ఉన్నారంటే ఆయన ప్రభావం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సాటి కవుల పట్ల సహృదయతే తప్ప అసూయ ఎరగని వ్యక్తిత్వం, ఎంత ఎత్తు ఎదిగినా అతి సామాన్య జీవితం గడపడం లాంటి ప్రత్యేకతలు ఆయనకే చెందుతాయని ఆయన తో పరిచయమున్న వారు చెపుతా రు. గుర్రం జాషువా అనంతరం అంతటి విశాల హృదయం, భావుకత లాంటి బహుముఖీన ప్రజ్ఞ సుధాకర్ లోనే కనబడుతుంది అంటే అతిశయోక్తి కాదు. దళిత సాహితీ రథసారథి ఎండ్లూరి సహ దర్మచారిణి దివంగత హేమలత, రచయిత్రి సామాజిక సేవకురాలు కాగా, వారి కూతురు ఎండ్లూరి మానస కథా రచయిత్రి, ఆమె రాసిన కథా సంపుటి "మిళి%శీ%ద" కు 2020 సం.పు కేంద్ర సాహిత్య యువ పురస్కారం లభించడం విశేషం. లలిత కళా పరిషత్ పురస్కారం, నల్గొండ, స్లిష్టల వెంకటల్లు దీక్షితులు స్మారక సాంస్కృతిక సాహితీ కళా సమితి , యల మంచిలి, ఫ్రీవర్స్ ఫ్రంట్, ఉదయ భారతి జాతీయ అవార్డు, భువనే శ్వర్, కవికోకిల జాషువా, తిలక్ అవార్డు, బెంగళూరు, గరిక పాటి సాహిత్య పురస్కారం కాకినాడ, సమతా రచయితల పురస్కారం అమలాపురం, రాజ మండ్రి ప్రతిభాపురస్కార్, రాజ మండ్రి, జాసిస్ అవార్డు, రాజ మండ్రి, మ్యాన్ ఆఫ్ ది ఇయర్, రాజమండ్రి, తెలుగు విశ్వ విద్యాలయం ధర్మనిధి పురస్కారం, బి.ఎస్. రాములు కథా పురస్కారం, ఎన్.జి. రంగాసెంటరీ అవార్డు, డెట్రాయిట్ తెలుగు అసో సియేషన్ సిల్వర్ జూబ్లీ అవార్డు, అమెరికా తెలుగు అసోసియేషన్ ఆటా, డల్లాస్ , సినారె పురస్కారం - కరీంనగర్ , నేదురుమల్లి జనార్ధన రెడ్డి ట్రస్ట్ ప్రకాశం, నెల్లూరు, సహృ దయ సాహితీ పురస్కారం, వరంగ ల్, కొండెపూడి శ్రీనివాసరావు కవితా పురస్కారం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ అధికారభాషా సంఘు పుర స్కారం, ఆంధ్రప్రదేశ్ ఉగాది విశిష్ట సాహిత్య పురస్కారం, గాడే పల్లి కుక్కుటేశ్వరరావు స్మారక పురస్కా రం, అద్దంకి, తపన ఫౌండేషన్ అవార్డు రాజమండ్రి, ప్రతిభా వంతులైన విశ్వవిద్యాలయ ఉపా ధ్యాయులకు రాష్ట్ర అవార్డు, కవి జాషువా సాహిత్య ఆం.ప్ర. ప్రభుత్వ అవార్డు, రాజహంస కృష్ణ శాస్త్రి కవితా పురస్కారం, పిఠా పురం, ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్ట్ ద్వారా ఎన్టీఆర్ ప్రతిభా పుర స్కారం, యువకళా వాహిని ద్వారా డాక్టర్ జి ఎన్ రెడ్డి మెమోరియల్ అవార్డు, అరుణ్ సాగర్ ట్రస్ట్ ద్వారా కవి అరుణ్ సాగర్ మెమోరియల్ అవార్డు, లెక్క లేనన్ని అందు కున్నారు. 28 జనవరి 2022 (శుక్రవారం) తెల్లవారు జామున హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు. 63వ పుట్టిన రోజు తర్వాత వారం రోజుల కే ఈ లోకాన్ని వదిలి వెళతారని ఎవరూ హిస్తారు. సుధాకర్ ఆకస్మిక అకాల మరణం ఆధునిక తెలుగు సాహిత్యానికి తీరని లోటు.

# బాల గేయ సాహిత్య ఆద్యులు

బాల సాహిత్య రచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడిగా భావిం చ బడతారు గిడుగు వెంకట సీతాపతి.1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రి యలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది. సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావ హారిక భాషోద్యమసారధి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంప తులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్ట భద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషా నుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలన చిత్రాల్లోను మరియు కొన్ని నాటకా ల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలు వడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితు లయ్యారు. చరిత్ర - రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాం ధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహిం చారు. ఆయన రచనల్లో ముఖ్య మైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలై నవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. " తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కా రం లభించింది. ఆయనను ఆంధ్ర విశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది. సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా - పిల్లి, రైలుబండి, ఈగా-సాలీడు మొదలైన రచనలు 1907-1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసు లో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి "భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులై నప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన,నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలానందం' అనే అనే శీర్షికతో పుస్తకరూపంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాల యాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చా రు. ఎందరో, కవులకు రచయిత లకు మార్గ దర్శకులయ్యారు. పల్నాటి యుద్ధం(1947), భక్తి మాల(1941), రైతు బిడ్డ(1939), పంతులమ్మ(1943), మాలపిల్ల (1938) తదితర తెలుగు సినిమా లలో నటించారు. ఆయన ఏప్రిల్ 19, 1969లో హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.

# జాతీయోద్యమంలో లాలాజీ పాత్ర

లాలా లజపతిరాయ్ జీవితం భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయి. ఆనాటి భారతీయులను ఎందరినో ఆయన భావాలు, త్యాగాలు ప్రభావితం చేశాయి.

ఆయన పిలుపు దేశ ప్రజల గుండెలలో మారుమోగి, లక్షలాది మంది భారతీయులు స్వాతంత్ర్య ఉద్యమంలోకి దిగి, ఆ మహా యజ్ఞంలో సమిధలు కావడానికి ప్రేరణ కలిగించింది. కోట్లాది ప్రజలకు ఆరాధ్య దేవునిగా లాలాజీ పూజలు అందుకున్నారనడంలో అతిశయోక్తి లేదు. 'నేను మరణించవచ్చు, కాని నానుండి వెలువడే ప్రతి నెత్తురు చుక్క నుండి లక్షలాది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవిస్తారు' అని ప్రకటించారు. లాలా మాట నిజం అయింది. అయన మరణానంతరం స్వాతంత్ర్యోద్యమం మరింతగా విస్తృతం అవుతుందని తెలిసిన భవిష్యత్ దర్శకుని జీవితం భారతీయులకు స్ఫూర్తిదాయకం. స్వదేశీ ఉద్యమం, ఆర్య సమాజాన్ని, అతివాద రాజకీయాలను సమన్వయ పరచిన భారత జాతీయ అగ్ర నాయకులలో లాలా లజపతిరాయ్ ఒకరు.

ఒకే భావాలు కలిగిన స్వాతంత్ర్య సమర యోధులైన లాలా లజపత్ రాయ్, బాల గంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్ లను "లాల్ బాల్ పాల్" అని పిలిచే వారు.లాలా లజపత్ రాయ్ (జనవరి 28, 1865 - నవంబరు17, 1928) పంజాబ్ రాష్ట్రం మోఘా జిల్లా ధుడీకె గ్రామంలో జన్మించారు. భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకరిగా చిరస్థాయిగా నిలిచి పోయారు. ఆయన "పంజాబ్ కేసరి" బిరుదాంచితులు అయినారు. అయన పంజాబ్ నేషనల్ బ్యాంకు, మరియు లక్ష్మి ఇన్సూరెన్స్ కంపెనీల స్థాపకుడు. లాహోర్‌లో న్యాయవిద్య అభ్యసిస్తున్నప్పుడు స్వాతంత్ర్యోద్యమం వైపు దృష్టి సారించారు. అదే సమయంలో స్వామి దయానంద సరస్వతి భావాలవైపు మొగ్గు చూపారు. 1877లో లాగోర్ ఆర్యసమాజ్ సభ్యుడిగా ఉంటూనే ఆర్య గెజిట్‌కు సంపాదకత్వం వహించారు. 1888, 1889 లలో జరిగిన జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాలలో ఆయన ప్రతినిధిగా పాల్గొన్నారు.

ఆ తర్వాత 1892లో హైకోర్టులో న్యాయవాదిగా లాహోర్ కు వెళ్లారు.

1885వ సంవత్సరంలో ఒక ప్రభుత్వ కళాశాల నుండి రెండవ తరగతి న్యాయవాద పరీక్షలో ఉత్తీర్ణులై హిస్సార్ లో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. ఆ తర్వాత 1892లో లాహోర్ కు మకాం మార్చారు. భారత జాతీయ కాంగ్రెస్ లోని ప్రముఖ నాయకులలో లాలా లజపతిరాయ్ ఒకరిగా గుర్తింపు పొందారు. 'స్వేచ్ఛ అనేది అభ్యర్థించడం నుంచి రాదు, కానీ అది పోరాడాలి' అనే బాల గంగాధర్ తిలక్, బిపిన్ చంద్ర పాల్‌ల అభిప్రాయాలతో ఆయన ఏకీభవించారు.

అలా భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించి 1920లో కలకత్తాలో జరిగిన ప్రత్యేక సమావేశానికి అధ్యక్షులుగా ఎన్నికైనారు. 1921లో "సర్వెంట్స్ ఆఫ్ పీపుల్స్ సొసైటి" పేరుతో స్వచ్ఛంద సంస్థను నెలకొల్పారు. జాతీయోద్యమంలో "పంజాబ్ కేసరి"గా పేరు పొందారు. "ఆర్య సమాజం నా తల్లి, వైదిక ధర్మం నా తండ్రి" అంటుండే వారు ఆయన.బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో లాలా కూడా పాల్గొన్నారని, ఆయనతో పాటు సురేంద్ర నాథ్ బెనర్జీ, బిపిన్ చంద్ర పాల్, అరవింద్ ఘోష్ లతో కలిసి బెంగాల్ తదితర ప్రాంతాల్లో ప్రజలను ఏకం చేసి స్వదేశీ ఉద్యమాన్ని ఉధృతం చేశారని చరిత్ర చేపుతున్నది. భారత దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఆయన తన పూర్తి శక్తిని వినియోగించారు. చివరికి న్యాయవాద వృత్తిని కూడా వదులు కున్నారు. సైమన్ కమిషన్ లో భారతీయ ప్రతినిధి ఎవరూ లేని అంశం భారతీయుల ఆగ్రహానికి ఆజ్యం పోయగా, ఆ తర్వాత దేశ వ్యాప్తంగా నిరసనలు మొదలైన నేపథ్యంలో లాలా లజపతిరాయ్ నిరసనలో ముందున్నారు. పోలీసు సూపరింటిండెంట్ జేమ్స్ ఎ. స్కాట్ కవాతును ఆపడానికి లాఠీచార్జి చేయాలని ఆదేశించారు. జేమ్స్ స్కాట్ బ్రిటిష్ పోలీసు ఉన్నతాధికారి విచక్షణ రహితంగా కసిగా, ఆవేశంగా లాఠీ దెబ్బలతో ఛాతీపై కొట్టాడు. 'ఇవాళ నా గుండెల మీద పడిన లాఠీ దెబ్బలు బ్రిటిష్ సామ్రాజ్య శవపేటికకి చివరిగా కొట్టిన మేకులవుతాయి.' అని ఆ సందర్భంగా లజపతి రాయ్ అన్న మాటలు. "అమాయక పౌరుల మీద దాడులకు దిగే ప్రభుత్వానికి నాగరిక ప్రభుత్వమని చెప్పుకునే హక్కు లేదు.

అలాంటి ప్రభుత్వాలు ఎక్కువ కాలం కొనసాగలేవు!' అంటూ గర్జింపుతో స్వాతంత్ర్య పోరాట చరిత్రలో పంజాబ్ సింహమంటూ కీర్తి పొందిన లాలా లజపతిరాయ్ ఒక సందర్భంలో అన్నమాటలివి.

ఆ మాటలు ఆయన కన్నుమూసిన రెండు దశాబ్దాలకు నిజమైనాయి. ఈ సంఘటనలో లజపతి రాయ్ తీవ్రంగా గాయపడి 1928 నవంబర్ 17న గుండె పోటుతో మరణించారు.

# జమ్మికుంటకు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా జిల్లా అడిషనల్ కలెక్టర్



**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి జనవరి 27** జమ్మికుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ సోమవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ముందడుగులో ఉన్న జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుండే విధంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. మున్సిపాలిటీ ఉన్న ప్రధాన సమస్యలపై దృష్టి సరిస్తామని ఆయన అన్నారు. ముందుగా ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ ని మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పుష్ప గుచ్చలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి,ఎంఏఈ నరేష్,టీపీఓ శ్రీధర్,భాస్కర్, వాణి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 27** హుజరాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా కరీంనగర్ జిల్లా అదను కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం కమిషనర్ సమ్మయ్య మేనేజర్ భూపాల్ రెడ్డి ఇతర ఉద్యోగులు ప్రత్యేక అధికారికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

## జిల్లా నుండి ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 27 : జిల్లా నుండి ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ, ఉద్యానవన,వెనుకబడిన తరగతుల అభివృద్ధి, బ్యాంకింగ్,వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా ఉత్పత్తుల ఎగుమతి అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో వ్యవసాయ,పరిశ్రమల రంగాలను ప్రోత్సహిస్తూ ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి చేస్తూనే అధిక మొత్తంలో ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేలా కృషి చేయాలని తెలిపారు. ఉత్పత్తుల ఎగుమతిని పెంచే విధంగా అధికారులు కార్యచరణ రూపొందించి ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని తెలిపారు. మామిడి,వరిధాన్యం ఎగుమతులపై అధిక దృష్టి సారించాలని,ప్రాసెసింగ్ యూనిట్లు,కోల్డ్-స్టోరేజ్ సెంటర్లను ఏర్పాటు చేసి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద కార్పెంటర్,బోట్ మేకర్, బ్లాక్ స్మిత్,పనిముట్ల తయారీ,లాక్ స్మిత్, శిల్పకారులు,స్వర్ణకారులు, కుమ్మరులు,పాదరక్షల తయారీ,మేస్త్రీలు,బుట్టల తయారీ,దర్జీలు,దోభిలు, మంగలి ఇతర వృత్తులకు సంబంధించి ఆర్థిక చేయూత అందించడం ద్వారా కులవృత్తుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని, పథకంపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ సంక్షేమ చైర్మన్ కోట్నాక్ తిరుపతి



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 27 : మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిన పోచమల్లు కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ సంక్షేమ శాఖ చైర్మన్ కోట్నాక తిరుపతి పరామర్శించారు. ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు దుప్పట్లు నగదు ఆర్థిక సాయం అందించారు. ప్రస్తుతం నివాసం ఉండడానికి రేకులకు కావలసిన 15 వేల రూపాయలను తక్షణ సాయంగా అందిస్తామని తెలిపారు. వారికి ఇందిరమ్మ ఇల్లు,మంటల్లో కాలిపోయిన వారి పిల్లల సర్టిఫికెట్లు ఇవ్వాలని మండల తాసిల్దార్ కు ఫోన్ ద్వారా సూచించారు. ఈ ఘటనపై మంత్రి సీతక్కతో మాట్లాడి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ యువకులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు పట్టుబడ్డ విద్యుత్ ఏఈ....

## 20 వేలు స్వాధీనం. కేసు నమోదు నాంపల్లి కోర్టులో హాజరు...



గజ్వేల్ నియోజకవర్గం జనవరి 27 ప్రజాబలం న్యూస్ :- విద్యుత్ సరఫరా చేయడానికి 30వేల లంచం డిమాండ్ చేయగా ఏసీబికి నీ బాధితులు ఆశ్రయించగా సోమవారం నాడు మధ్యానం 1 గంట సమయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల ప్రకారం మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కల్లకల్ అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణ 63 కేవిని ఫేజ్ 3 డీటీఆర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేయడానికి 30వేల లంచం మాట్లాడుకున్నారు.

అనుకున్న విధంగా మొదట 10 వేలు తీసుకున్న ఏఈ సోమవారం 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఏసీబీ అధికారులను ఫిర్యాదారులు సంప్రదించగా నేడు కార్యాలయానికి చేరుకున్న ఏసీబీ అధికారులు 20000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని కుడి చేతి వేళ్ళు ఫింగర్ ప్రింట్ ట్స్ ఆధారంగా ప్యాంట్ ప్యాకెట్ లో నుంచి 20,000 స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేక అధికారి ఎస్పీఈ అండ్ ఏసీబీ నాంపల్లి కోర్టులో హాజరు పరిచి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఆ మంత్రులు ఎవరు...

గుంటూరు, జనవరి 27, ఆంధ్రప్రదేశ్ లో మంత్రులకు చెమటలు పట్టించే వార్త ఇది. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం నుంచి మంత్రుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు అందాయి. అధికారులు ఈ నివేదికను తయారు చేసి పంపాలని కోరడంతో మంత్రుల గుండెల్లో గుబులు బయలుదేరింది. గత కొన్ని మంత్రి వర్గ సమావేశాల నుంచి చంద్రబాబు తమ పనితీరుపై నివేదికలు ఇవ్వాలని పదే పదే చంద్రబాబు కోరుతున్నారు. అయితే ముగ్గురు మంత్రులు మినహా ఎవరూ నివేదికలు అందించలేదు. దీంతో స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. మంత్రుల పనితీరుపై తమ కార్యాలయానికి వెంటనే నివేదిక పంపాలని ముఖ్యమంత్రి కార్యాలయం కోరింది ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు తన మంత్రివర్గంలో తొలిసారి సీనియర్లను పక్కన పెట్టి యువతకు ప్రాధాన్యత కల్పించారు. అయితే ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏడు నెలలు గడుస్తుండటంతో వారి పనితీరును అధ్యయనం చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. పనితీరు ఆధారంగానే మంత్రి పదవిలో వారిని కొనసాగించాలా? లేదా? అన్ననిర్ణయం కూడా తీసుకోనున్నారు. అనేక విషయాల్లో మంత్రులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటం చంద్రబాబు దృష్టికి వచ్చింది. దీంతో పాటు కొందరు మంత్రులు తమకు అప్పగించిన శాఖలపై పట్టు సాధించకపోవడంతో పాటు జిల్లాల్లోనూ కూటమి నేతల మధ్య విభేదాలను చక్కబెట్టడంలో విఫమయ్యారన్న అభిప్రాయంతోనే చంద్రబాబు ఈ నివేదికను కోరినట్లు సమాచారం. ఏడు నెలల కాలంలో... ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి గత జులై నుంచి డిసెంబర్ వరకు మంత్రుల పనితీరుపై నివేదికలు పంపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మంత్రులు పాల్గొన్న అధికారిక కార్యక్రమాలతో పాటు శాఖాపరంగా అమల్లోకి తెచ్చిన సంస్కరణలు, ఇతర నిర్ణయాల అమలు, పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలు వంటి వాటిపై ఆరు నమూనాల ద్వారా పంపాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఒకే మంత్రి పర్యవేక్షిస్తున్న శాఖలు, ఒకటి కంటే ఎక్కువగా ఉంటే అందుకు తగ్గట్లు విడిగా సమాచారం ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. రిపోర్టుల ఆధారంగా మంత్రుల పనితీరుకు చంద్రబాబు రేటింగ్ ఇవ్వనున్నారు. గత రెండు కేబినెట్ మీటింగ్ లలోనూ మంత్రుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు చేసినా పట్టించుకోకపోవడంతో తాజాగా ఆదేశాలను ప్రభుత్వం నుంచి రావడంతో మంత్రుల్లో గుబులు బయలుదేరింది.

## పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకులకి సన్మానం...



గజ్వేల్ నియోజకవర్గం జనవరి 27 ప్రజాబలం ప్రతినిధి :-పాఠశాలలో విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలు కల్పన చేసి విద్యా అభివృద్ధికి కృషి చేసిన నాయకులకి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు లు సిబ్బంది కలిసి సన్మానం చేశారు. మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాదులు నాగి రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక చొరవ తీసుకొని 8లక్షల రూపాయలతో పాఠశాల లో మరుగు దొడ్లు ఏర్పాటు చేసిన తాజా మాజీ సర్పంచి ప్రభావతి పెటన్న అలాగే ఇతర అభివృద్ధి సహకరించిన మాజీ సర్పంచి సంజీవ్ రెడ్డి,ఎలక్షన్ రెడ్డి, కొత్తూరీ నర్సింలు, నరాల మహిపాల్, రామ్ రెడ్డి నీ శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆదివారం నాడు జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థుల నృత్యాలు చేసి స్వతంత్ర సామర యోధులను గుర్తు చేసుకున్నారు.

## విజయసాయిరెడ్డి స్థానంలో నల్లారి...



తిరుపతి, జనవరి 27 ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఆయన స్థానంలో ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే మెగాస్టార్ చిరంజీవి పేరు ప్రముఖంగా వినపడుతున్నా అది ప్రచారం మాత్రమేనంటున్నారు. చిరంజీవి రాజకీయాలకు దూరంగా ఉండాలనుకుంటున్నారు. ఆయన సినిమాలకు మాత్రమే పరిమితమవుతున్నారు. ఆయన మోదీతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నంత మాత్రాన రాజకీయాల్లోకి తిరిగి ఎంట్రీ ఇచ్చినట్లు కాదని జనసేన ముఖ్యనేతలే చెబుతున్నారు. చిరంజీవి కూడా రాజ్యసభ పదవిని తీసుకునేందుకు ఇష్టంగా లేరు. అస్సలు రాజకీయాల జోకి రాకూడదని ఆయన బలంగా నిర్ణయించుకున్నారని మెగా ఫ్యాన్స్ చెబుతున్నారు అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అయితే చంద్రబాబు నాయుడు నుంచి కూడా పెద్దగా అభ్యంతర పెట్టకపోవచ్చని అంటున్నారు. చిత్తూరు జిల్లాలో నల్లారి, నారా కుటుంబాలు కలిస్తే వచ్చే ఎన్నికల్లోనూ అత్యధిక స్థానాలను సాధించవచ్చని, దీంతో పాటు రెడ్డి సామాజికవర్గంలోనూ సానుకూలత కూటమి పార్టీలకు లభిస్తుందన్న అంచనాతో ఆయనను ఎంపిక చేసే అవకాశాలున్నాయంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన తర్వాత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గత కొంతకాలం మౌనంగా ఉంటున్నారు. ఇటీవల ఆయన యాక్టివ్ కావడంతో హస్తిన నుంచి వచ్చిన సంకేతాలే కారణమని చెబుతున్నారు. విజయసాయిరెడ్డి రాజీనామా తన వల్లనే జరిగింది కాబట్టి తమకే కేటాయించాలని బీజేపీ పట్టుబట్టిందని, ఇప్పటికే చంద్రబాబు దృష్టిలో ఉందని, ఇటీవల అమరావతి లో జరిగిన హైలెవెల్ మీటింగ్ లోనే ఈ విషయం చర్చకు వచ్చినట్లు పార్టీ వర్గాల్లో గుసగుసలాడుతున్నాయి. కేంద్రంలో కీలకమైన నేతను విజయసాయిరెడ్డి గత కొంత కాలం కలిసినప్పుడే రాజీనామా ఫిక్స్ అయిపోయిందంటున్నారు. అయితే వెనువెంటనే కాకుండా రాజీనామా నిర్ణయాన్ని కొంత ఆలస్యంగా విజయసాయిరెడ్డి వెల్లడించారని అంటున్నారు. ఈ స్థానంలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు దాదాపు ఖాయమయినట్లేనని అంటున్నారుచంద్రబాబు కూడా అందుకే చిత్తూరు జిల్లా నుంచి మంత్రి లేకుండా తన కేబినెట్ ను విస్తరించడం కూడా అందుకు కారణమని చెబుతున్నారు. నల్లారి కుటుంబాన్ని పక్కనపెట్టారంటే అప్పుడే కొందరు సందేహించారు. అన్నదమ్ముల్లో ఒకరికి మంత్రి పదవి లభిస్తే మరొకరికి రాజ్యసభ పదవి దక్కదని భావించి పదవులకు దూరంగా ఉన్నారన్న టాక్ కూడా వినపడుతుంది. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని 2014 టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే పార్టీలో చేరిన వెంటనే నామినేటెడ్ పదవిని ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ పదవికి రెడ్డి కోటాలో నల్లారిని ఎంపిక చేస్తారన్న టాక్ బలంగా వినిపిస్తుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## అమరావతిలో ఎయిర్ పోర్టు, స్టేడియం

విజయవాడ, జనవరి 27, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే గన్నవరం (విజయవాడ), విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, రాజమండ్రిలో ఎయిర్‌పోర్ట్‌లు ఉన్నాయి. వీటి ద్వారా విమానాల రాకపోకలు సాగుతున్నాయి. అయితే.. ఎయిర్ కనెక్టివిటీని మరింత పెంచాలని కూటమి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగానే మరో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించాలని భావిస్తోంది.సీఆర్డీఏ పరిధిలో 3,000 నుంచి 5,000 ఎకరాల విస్తీర్ణంలో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ అధికారులు ఎయిర్ ఇండియాతో సహా అనేక కంపెనీల ప్రతినిధులతో దావోస్‌లో సమావేశమయ్యారు. విమానాశ్రయ నిర్మాణం ప్రణాళికలపై చర్చించారు. దీంతో కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మాణం అంశం తెరపైకి వచ్చింది. ఈ కొత్త విమానాశ్రయాన్ని అమరావతికి అతి సమీపంలో నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో గన్నవరం విమానాశ్రయం ఉంది. ఇది విజయవాడ నుంచి 21.3 కిలోమీటర్ల దూరంలో ఉంది. విశాఖపట్నం వెళ్లే జాతీయ రహదారి పక్కనే ఎయిర్‌పోర్ట్ ఉంది. అయితే.. ఈ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటోంది. ఇక్కడికి చేరుకోవడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా కొత్త ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. కొత్త విమానాశ్రయాన్ని అమరావతికి సమీపంలో ప్లాన్ చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం అమరావతిలో మళ్లీ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ భూములు సరిపడా అందుబాటులో ఉన్నాయి. ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తే.. వివిధ కంపెనీలు తమ కార్యాలయాలను అమరావతిలో ఏర్పాటు చేస్తారని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు భూముల ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందిఅమరావతి ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తే.. ఇక్కడ ఎలాంటి రద్దీ ఉండదు కాబట్టి వేగంగా పనులు జరిగే అవకాశం ఉంది. పక్కా ప్రణాళికతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మాణం చేపట్టవచ్చు. అలాగే రాజధానిలో విమానాశ్రయం ఉంటుంది. అమరావతికి వచ్చేవారు నేరుగా చేరుకోవచ్చు. అమరావతి అభివృద్ధి కూడా వేగంగా జరిగే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

భారీ స్టేడియం

తెలుగు రాష్ట్రాల్లో క్రికెట్ అభిమానులకు ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం.. మంచి కిక్ ఇస్తోంది. సకల వసతులతో, అన్ని హంగులతో తీర్చిదిద్దాలని భావిస్తున్న రాజధాని అమరావతిలో దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ? ఏసీఏ అధ్యక్షు?, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. ఇప్పటికే.. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపిన ఆయన.. కూటమి ప్రభుత్వం అధికారం ముగిసి ఎన్నికలకు వెళ్లే లోపుగానే జాతీయ స్థాయిలో అతిపెద్ద క్రికెట్ స్టేడియం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇప్పుడు ఈ వార్త తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని యువతకు ఆనందాన్ని కలిగిస్తోందిఏపీ రాజధాని అమరావతిని అంచనాలకు మించి రూపొందించాలని, అక్కడ అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన నిర్మాణాలతో పాటు మిగతా వనరుల్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా.. రెండు వందల ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీని నిర్మాంచాలని ప్రణాళికలు రచిస్తోంది. ఆ స్పోర్ట్స్ సిటీలోనే ఈ భారీ స్టేడియాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్న ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్.. ఈ స్టేడియం కోసం 60 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తే.. విశాఖలోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియానికి దీటుగా తీర్చిదిద్దుతామని అంటున్నారు. దేశంలో ఇప్పటి వరకూ అతి పెద్ద క్రికెట్ స్టేడియం గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఉంది. దీని సిట్టింగ్ సామర్థ్యం 1.10 లక్షలు. కాగా.. ఈ స్టేడియం కంటే పెద్దగా, సిట్టింగ్ సామర్థ్యం 1.25 లక్షలతో అమరావతిలోని స్టేడియాన్ని తీర్చిదిద్దాలన ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవలే స్టేడియాన్ని పరిశీలించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్).. స్టేడియంలో ప్రస్తుతానికి చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పనకు ఏసీఏ నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ నుంచి సైతం ఆర్థిక సాయం కోరతామని తెలిపిన? ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ బోర్డు.. స్థానికంగా బోర్డు నుంచి కొంత మేర సమీకరిస్తామని తెలిపింది. అన్ని రకాల హంగులతో అమరావతిని నిర్మించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. క్రీడలకు సైతం మంచి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అమరావతిలో వేగం పుంజుకున్న పనులు.. కూటమి నేతల హయాంలోనే ఓ రూపుదిద్దుకుంటాయని ప్రకటించారు. అమరావతిలో 2029 జాతీయ క్రీడలు నిర్వహించడానికి బిడ్ వేయనున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి విశేష చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఎంపీ కేశినేని.. క్రికెట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా మూడు అకాడమీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల క్రికెట్ అభిమానులకు అందుబాటులో ఉండేలా.. ఉత్తరాంధ్ర, విజయవాడ, రాయలసీలో ఈ అకాడమీలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అవసరమైతే.. వీటిన నిర్వహణకు మిథాలీ రాజ్, రాబిన్ సింగ్ వంటి ప్రముఖుల్ని తీసుకు వస్తామని తెలిపారు. వారి ఆధ్వర్యంలో క్రికెట్ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.

# రాజీనామా... లేక డ్రామానా...

విశాఖపట్టణం, జనవరి 27, వైఎస్సార్ ఫ్యామిలీకి నమ్మిన బంటుగా విజయసాయిరెడ్డికి పేరుంది. ఒక ఆడిటర్ గా తన ప్రస్థానం ప్రారంభించిన సాయిరెడ్డికి రాజకీయ స్థానం కల్పించింది మాత్రం వైఎస్ ఫ్యామిలీనే. దివంగత సీఎం వైఎస్సార్ బ్రతికి ఉన్నప్పుడే, ఆడిటర్ గా ఆస్తుల వ్యవహారాలను సాయిరెడ్డి చక్కబెట్టేవారు. ఆ పరిచయం చివరకు మాజీ సీఎం జగన్ కు ఆత్మలా మారేలా చేసింది. వైఎస్సార్ కు ఆత్మ అంటే కేవీపీ రామచంద్రరావు పేరు వినిపించడం మామూలే.

అలాగే జగన్ కు ఆత్మ అంటే విజయసాయిరెడ్డి పేరు వినిపిస్తుంది. అందుకే వైఎస్సార్ చనిపోవడంతోటే సాయిరెడ్డి జగన్ కు రైట్ హ్యాండ్ అయ్యారు. ఆ తర్వాత అక్రమాస్తుల కేసులు నమోదు కాగానే జగన్ జైలుకు వెళ్లారు. ఈ కేసులలో ఏ1 జగన్ కాగా, ఏ2 విజయసాయి రెడ్డి ఉన్నారు. అక్రమంగా ఆస్తులు కూడగట్టారనే అభియోగం కింద 2012 మే 27న సీబీఐ.. జగన్‌ను అరెస్టు చేసింది. ఈ కేసుకు సంబంధించి 16 నెలల పాటు జగన్ చంచల్ గూడ జైలులో ఉన్నారు. 2013 సెప్టెంబర్ 2 లో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.అలా జగన్ బెయిల్ పై రాగానే, సాయిరెడ్డి అండగా నిలిచారు. 2011 మార్చి 11న వైసీపీని స్థాపించిన జగన్ రాష్ట్రమంతా పాదయాత్ర నిర్వహిస్తే, రూట్ మ్యాప్ అంతా తానై సాయిరెడ్డి నడిపించారు. ఆ తర్వాత ఆడిటర్ గా కంటే పార్టీ వ్యవహారాలు చక్కబెట్టడంలో సాయిరెడ్డి ప్రాధాన్యత పెరిగింది. పార్టీలో నెంబర్ ? 2 స్థానం సాయిరెడ్డిదేనని క్యాడర్ కూడ భావించేవారు. 2014 లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ కేవలం ప్రతిపక్ష హోదా మాత్రమే దక్కించుకుందిదీనితో సాయిరెడ్డికి రాజ్యసభ పదవి వరించింది. మళ్ళీ 2019లో ఎన్నికలు జరగడం వైసీపీ అధికారంలోకి రావడంతో చక్రం తిప్పారు సాయిరెడ్డి. ఎంపీగా నిరంతరం ఢిల్లీలో ఉంటూ.. జగన్ అక్రమాస్తుల కేసు ఊసు వచ్చినప్పుడల్లా, కేంద్రంతో కలవడం సాయిరెడ్డికి విధిగా మారిందని రాజకీయ విశ్లేషకులు అంటారు. అంతేకాదు అధికారంలో ఉన్నప్పుడు భూ ఆక్రమణలకు సాయిరెడ్డి పాల్పడ్డారన్న ఆరోపణలు కూడ ఉన్నాయి. ఈ తరుణంలో పలుమార్లు జగన్ కు సాయిరెడ్డికి విభేధాలు వచ్చాయని టాక్ నడిచింది. కానీ వారిద్దరి స్నేహం ఈనాటిది కాదు కదా.. అందుకే పార్టీకి విధేయుడిగా కొనసాగారు సాయిరెడ్డిఅయితే 2024 ఎన్నికలు మాత్రం వైసీపీకి భారీ షాకిచ్చాయి. కేవలం 11 సీట్లకు వైసీపీ పరిమితం కాగా, మళ్లీ పార్టీ కోలుకోవడం మాత్రం ఇక కల్లే అంటారు రాజకీయ విశ్లేషకులు. అందుకే ఒక్కొక్కరుగా పార్టీకి చెందిన సీనియర్ నేతలు ఇటీవల పార్టీ వీడారు. ఎంత మంది వీడినా అగ్ర నాయకులు వీడరన్న ధీమా జగన్ లో కూడ ఉండేది. వాటిని పటాపంచలు చేస్తూ తాజాగా సాయిరెడ్డి రాజీనామా చేశారు. పార్టీకి రాజీనామా చేయడంతో పాటు, ఎంపీ పదవికి కూడ రాజీనామా చేసి భారీ షాకిచ్చారు. ఇకపై తాను వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తానని, రాజకీయాలు వదిలేస్తున్నట్లు సాయిరెడ్డి ప్రకటించారు. ఇదే ఇప్పుడు ఏపీలో పొలిటికల్ టాక్ కావడం విశేషం.సాయిరెడ్డి రాజీనామాపై టీడీపీకి చెందిన కొందరు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జగన్, సాయిరెడ్డి ఇద్దరూ కలిసి పక్కా ప్లానింగ్ ప్రకారం అడుగులు వేస్తున్నారని, అందులో భాగంగానే రాజీనామా డ్రామా అంటూ విమర్శిస్తున్నారు. ఇటీవల జగన్ అక్రమాస్తుల కేసుపై సుప్రీం కోర్టు విచారణ వేగవంతం చేసిందని, ఆ కేసులను చక్కబెట్టే భాద్యత సాయిరెడ్డి తీసుకున్నట్లు నాయకులు బాహాటంగానే చెబుతున్నారు. కేసు విచారణ సాగితే జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని, ఒకవేళ పీఎం మోడీని జగన్ కలిస్తే బయట ప్రచారం మరోలా సాగే అవకాశం ఉందట. అందుకే సాయిరెడ్డి చేత రాజీనామా చేయించి, జగన్ తన కేసుల సంగతి చూడమని ఆదేశించినట్లు టీడీపీ ప్రచారం సాగిస్తోంది.జగన్ కు ఆత్మలా ఉన్న సాయిరెడ్డి రాజీనామా డ్రామా ఆడితే తమకు తెలియదా అంటూ కూటమి అంటోంది. పార్టీ స్థాపించిన సమయంలోనే కాక, వైఎస్సార్ ఆస్తుల వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన సాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెబితే నమ్మే పరిస్థితిలో ఏపీ ప్రజలు లేరని, దీని వెనుక పెద్ద కథే ఉందంటున్నారు టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న. అసలే ఇప్పుడే వైసీపీ పుంజుకొనే పరిస్థితి లేదు.అందుకే సాయిరెడ్డి పార్టీలో ఉన్నా ఒకటే.. లేకున్నా ఒకటే. అందుకే రాజీనామా చేయించి, విజయసాయి రెడ్డికి జగన్ పెద్ద భాద్యత అప్పగించారని పొలిటికల్ టాక్. తన కేసులలో సాయిరెడ్డి పేరు కూడ ఉన్న నేపథ్యంలో ఇద్దరూ కలిసి కేసుల నుండి బయట పడేందుకు పక్కా ప్లాన్ వేసినట్లు టీడీపీ ఆరోపణ. ఏదిఏమైనా జగన్ ప్లాన్ ప్రకారం సాయిరెడ్డి రాజీనామా చేశారో లేక ఉద్దేశపూర్వకంగా తప్పుకున్నారో ఏమో కానీ, టీడీపీ మాత్రం ఏపీ ప్రజలు అంత అమాయకులు కాదు.. మీ డ్రామాలు నమ్మడానికి అంటూ స్పందిస్తోంది.

# నాగసాధువులు ఎక్కడ నుంచి వస్తారు...ఎక్కడికి వెళతారు

లక్నో, జనవరి 27, (న్యూస్ పల్స్) యాగ్‌రాజ్‌లో నిర్వహించే మహా కుంభమేళా ఫిబ్రవరి చివరి వరకు కొనసాగుతుంది. మహా కుంభమేళా 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు నిర్వహించబడుతుంది. ఈ సమయంలో వివిధ ముఖ్యమైన స్నాన తేదీలకు ప్రత్యేక మతపరమైన ప్రాముఖ్యత ఉంటుంది. ఈ తేదీలలో భక్తులు ఆచరించే స్నానాన్ని అమృత స్నాన్ అంటారు. కానీ మహా కుంభ మేళాలో ఉన్న వేలాది మంది నాగ సాధువులు కుంభమేళా తర్వాత ఎక్కడికి వెళతారు అని ఎప్పుడైనా ఆలోచించారా?..మహా కుంభమేళాలో ప్రతిరోజూ దాదాపు 50 లక్షల మంది భక్తులు స్నానాలు ఆచరిస్తున్నారు. ఇప్పటివరకు 11 కోట్లకు పైగా ప్రజలు సంగంలో స్నానం చేశారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. నివేదికల ప్రకారం, స్నానం చేసే వారి సంఖ్య ప్రతిరోజూ పెరుగుతోంది. పౌష పూర్ణిమ నాడు మొదటి స్నానం నాడు 1 కోటి 75 లక్షలకు పైగా ప్రజలు స్నానం చేశారు. మరోవైపు, మకర సంక్రాంతి నాడు 3 కోట్ల 50 లక్షలకు పైగా ప్రజలు అమృత స్నానం ఆచరించారు.నాగ సాధువులు సనాతన ధర్మాన్ని పాటించేవారు. వీరిని అఖారా అని పిలుస్తారు. ఈ సాధువులు నగ్నంగా ఉన్నారు. వారు బట్టలు లేకుండా జీవించడం తను ప్రాపంచిక కోరికలను త్యజించాడనడానికి ప్రతీక. నాగ సాధువులు గంగా, యమునా, సరస్వతి సంగమంలో స్నానం చేయడం ద్వారా తమ ధ్యానాన్ని మరింత శక్తివంతం చేసుకుంటారు. వారి జీవితం తపస్సు, ధ్యానం, మోక్ష సాధనకు అంకితం చేయబడింది. నాగ సాధువులు రోజంతా ధ్యానం , సాధనలో గడుపుతారు. ముఖ్యంగా స్నానం , పద్మాసనాలతోనే సమయం గడిచిపోతుందిఇప్పుడు ప్రశ్న ఏమిటంటే కుంభమేళా తర్వాత నాగ సాధువులు ఎక్కడికి వెళతారు. కుంభమేళా తర్వాత, నాగ సాధువులు తపస్సు కోసం తిరిగి వస్తారు. వారు దేశంలోని కొన్ని రాష్ట్రాలను ఎక్కువగా ఇష్టపడతారు. సాధారణంగా కుంభమేళా తర్వాత, నాగ సాధువులు ప్రయాగ్‌రాజ్, నాసిక్, హరిద్వార్, ఉజ్జయిని వంటి ప్రధాన పుణ్యక్షేత్రాలలో నివసిస్తారు. ఇవి ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, హిమాచల్, ఉత్తరాఖండ్ , మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఎక్కువగా కనిపిస్తాయి. నాగ సాధువులను వీధుల్లో చాలా అరుదుగా చూస్తారు, కారణం వారు ఏకాంతంగా జీవించడానికి , తపస్సు చేయడానికి ఇష్టపడతారు. నాగ సాధువులు శివుని గురించి తపస్సు చేస్తారు.. వారు ఆయన భక్తులు. దేశంలో ఒకే ఒక్క కుంభమేళాలో మాత్రమే ఇంత పెద్ద సంఖ్యలో నాగ సాధువులు ఒకచోట చేరుతారు. ఇక్కడ దీక్ష తీసుకున్న తర్వాత వారు తిరిగి వెళ్లిపోతారు.

# ప్రయాగ్ రాజ్ నీటితో ఇంట్లో చేయవచ్చా

అలహాబాద్, జనవరి 27, ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవాల్లో మహా కుంభమేళా ఒకటి. నేటి నుంచి మహా కుంభమేళా ప్రారంభం అయ్యింది. ఫిబ్రవరి 26 వరకు ఈ మహా కుంభమేళా జరగనుంది. దీన్ని ఘనంగా ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లోనిర్వహిస్తున్నారు. ఈ మహా కుంభమేళాకి లక్షలాది భక్తులు వెళ్తుంటారు. పవిత్ర నదులు అయిన గంగా, యమునా, సరస్వతి మూడు నదుల సంగమంలో స్నానం చేయడానికి భక్తులు ఎక్కువగా వస్తుంటారు. మొత్తం నాలుగు ప్రదేశాల్లో ఈ మహా కుంభమేళాజరుగుతుంది. అలహాబాద్ ప్రయాగ్‌రాజ్ , హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌ల జరుగుతుంది. ఎంతో అంగరంగ వైభవంగా జరిగే ఈ మహా కుంభమేళాను 12 ఏళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. వివిధ దేశాల నుంచి కూడా ఈ కుంభమేళాకు భక్తులు వెళ్తుంటారు. అయితే కొందరికి ఈ కుంభమేళాకు వెళ్లడానికి వీలు కుదరదు. వ్యక్తిగత సమస్యలు, దూరం వంటి కారణాల వల్ల చాలా మంది కుంభమేళాలో స్నానం చేయలేరు. దీంతో పుణ్యం రాదేమో అని బాధపడుతుంటారు. అయితే మీరు మహా కుంభమేళాకు వెళ్లకపోయిన కూడా స్నానం చేసే ప్రతిఫలం పొందాలంటే మాత్రం కొన్ని నియమాలు పాటించాలని పండితులు చెబుతున్నారు.మహా కుంభమేళాకు వెళ్లడానికి అందరికి కూడా వీలుపడదు. అలాంటి వారు ఎవరైతే వెళ్తారో వారిని నీరు తీసుకురమ్మని చెప్పండి. వారు తీసుకొచ్చిన నీటిలో మీరు కాస్త నీరు కలిపి ఆ నీటితో స్నానం చేయండి. కనీసం చుక్క నీరు అయిన కూడా మీకు పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. మీరు తెలిసిన వారు కూడా ఎవరూ కుంభమేళాకు వెళ్లడం లేదు అనుకుంటే.. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఇక్కడి నీరు, ప్రసాదాలు పంపుతాయి. వాటిలో మీరు మీ డిటైల్స్ అన్ని కూడా నమోదు చేసుకుంటే మీకు తప్పకుండా అన్ని వస్తాయి. ఇలా చేయడం వల్ల కూడా మీకు పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ పవిత్ర స్నానం చేయడానికి ఎందరో భక్తులు భారీ సంఖ్యలో తరలి వెళ్తుంటారు. 12 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ మహా కుంభమేళాకి తప్పకుండా వెళ్లాలని చాలా మంది ప్లాన్ చేసుకుంటారు.

ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో ఎక్కువగా పవిత్ర స్నానాలు చేస్తారు. ఇక్కడ స్నానం చేయడం వల్ల పాపాలు అన్ని కూడా తొలగిపోతాయని నమ్ముతారు. అయితే ఈ త్రివేణి సంగమం నుంచి నీరు ఇంటికి తీసుకొచ్చి చల్లితే ఇంట్లో ఉన్న గ్రహ, వాస్తు దోషాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. త్రివేణి ఘాట్ నుంచి తీసుకొచ్చిన నీటిని స్నానం చేసే వాటర్‌లో కలపడం వల్ల మానసిక సమస్యలు అన్ని కూడా క్లియర్ అయి ప్రశాంతంగా ఉంటారు. ఈ మహా కుంభమేళా నీటిలో స్నానం మాత్రమే ఆచరించకుండా.. ఇంటికి తీసుకొచ్చి చల్లితే పాపాలు అన్ని కూడా తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు.

## పురుగులమందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

### తన చావుకు ఆ ముగ్గురే , వైరల్ అవుతున్న సెల్ఫీ వీడియో

డోర్నకల్: పురుగుల మందు సేవించి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది.మృతుడి సెల్ఫీ వీడియో కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన పగడాల సతీష్ (30)తన చావుకు అదే గ్రామానికి చెందిన వెంకన్న,పవన్,చరణ్ కారకులని ఆరోపించాడు.!తనను అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశాడు.స్టేషన్లో తన ఫిర్యాదు పట్టించుకోలేదని కారకులు దౌర్జన్యంగా తనపై కేసు నమోదు చేయించారని ఆరోపించాడు. తనకు ఇద్దరు పిల్లలు కుటుంబానికి న్యాయం చేయాలని పురుగుల మందు తాగి చనిపోతున్నట్లు పేర్కొన్నాడు.అట్టి వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ అవుతుంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేడు స్వతంత్ర సమరయోధుడు, పంజాబ్ కేసరి

## లాలా లజపత్ రాయ్ జయంతి



లాలా లజపత్ రాయ్ భారత్ కు చెందిన రచయిత మరియు రాజకీయనాయకుడు. పంజాబ్ రాష్ట్రం మోఘా జిల్లా ధుడీకె గ్రామంలో జనవరి 28, 1865 జన్మించి , నవంబరు 17, 1928న బ్రిటిష్ వారి దాడి కారణంగా చికిత్స పొందుతూ మరణించారు. భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ రాజ్కు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకడుగా చిరస్థాయిగా నిలిచిపోయాడు. ఇతడిని భారతీయులు పంజాబ్ కేసరి అనే బిరుదును ఇచ్చారు. ఇతను పంజాబ్ నేషనల్ బ్యాంకు మరియు లక్ష్మి ఇన్సూరెన్స్ కంపెనీల స్థాపకుడు.

లాల్ (లాలా లజపత్ రాయ్), బాల్ (బాలగంగాధర తిలక్), పాల్ (బిపిన్ చంద్రపాల్) త్రయం, ఆకాలంలో లాల్-బాల్-పాల్ గా ప్రసిద్ధి. వీరిలో ఆయన ఒకడు. 1928 లో భారతదేశ పర్యటనకు వచ్చిన సైమన్ విచారణ సంగము (సైమన్ కమిషన్ ) ను వ్యతిరేకించుతు లలా లజపతిరాయి చేసిన ఆందోళన బ్రిటిష్ ఇండియా చరిత్రలో చాల ప్రముఖమైనది. 1920-30 దశాబ్దములో జాతీయకాంగ్రెస్సు వారి మెత్తదనపు మితవాద సిద్దాంతమును విడనాడి తీవ్రజాతీయవాదు లలో లాలా లజపతిరాయి ప్రముఖుడు. లాలాలజపతిరాయ్ మరణాంతరం బ్రిటీష్ వారిని ఎలాగైన దెబ్బతీయాలని నిర్ణయించుకున్న భగత్ సింగ్ ఆ ప్రతీకారేచ్చతోనే భగత్ సింగ్ బృందం స్కాట్ అనుకుని శాండర్స్ అనే అధికారిని హత్య చేశారు. ఆయన స్ఫూర్తితో స్వాతంత్ర ఉద్యమం మరింత ఉధృతమై కొన్నేళ్లకు దేశాన్ని వదిలి బ్రిటీష్ పాలకులు వెళ్లకతప్పలేదు. “నేను మరణించవచ్చు కానీ.. నానుండి వెలువడే ప్రతీ నెత్తురు చుక్క నుంచి లక్షలాది స్వాతంత్ర సమరయోధులు ఉద్భవిస్తారు” అన్న లాలాజీ మాటలు అక్షర సత్యాలయ్యాయి.

# ఉచితాలపై మళ్లీ చర్చ...

ప్రభుత్వాలు, సంస్థలు ప్రజలకు ప్రాథమిక అవసరాలు, సహాయం లేదా ప్రోత్సాహాన్ని అందించేందుకు ఉచిత పథకాలను ప్రవేశపెడతాయి. ఈ పథకాలు సాధారణంగా ప్రజల సంక్షేమం, ఆరోగ్యం, విద్య, పౌర సేవలు, ఇతర అవసరాలను తీర్చేందుకు రూపొందించబడతాయి. ఉచిత పథకాలు సాధారణంగా సాయపడేవిగా అనిపించినప్పటికీ, వాటి ప్రయోజనాలు, దుష్ప్రభావాలను బట్టి వాటి ప్రయోజనాలు మేలు చేసే విధానం కూడా మారుతుంది.ఉచిత పథకాలు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వా?వలు రూపొందిస్తున్నాయి. అమలు చేస్తున్నాయి. ఉచిత ఆరోగ్య సేవలు, ఉచిత విద్య, నిత్యావసరాల రేట్లలో తగ్గింపులు, గడచిన బడ్జెట్ ప్రకటనల్లో అన్నిటికి బాగా ఉపయోగపడే పథకాలు. వీటి ద్వారా చాలా మంది పేదరికంలో ఉన్న వారు లేదా ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారు తమ జీవన విధానాలను మెరుగుపరచుకునే అవకాశాన్ని పొందుతారు. కొన్ని ఉచిత పథకాలు ప్రజలకు ప్రాథమిక సేవలను అందించేందుకు విస్తృతంగా ఉపయోగపడతాయి. ఉదాహరణకు, ఉచిత విద్య, ఆరోగ్య బీమాలు, ఉచిత సాంకేతిక శిక్షణ తదితర పథకాలు, ఆర్థికంగా అశక్తులైన వారి కోసం అవి పెద్ద ఉపకారం అవుతాయి. ఇవి అనేక పేద కుటుంబాలకు, అనాథలకు, నిరుపేదలకు, వృద్ధులకు మరియు దివ్యాంగులకు అవకాశం కల్పిస్తాయి. ఉచిత పథకాలు సమాజంలోని అన్ని వర్గాల మధ్య సమానత్వాన్ని పెంపొందిస్తాయి. ప్రాథమిక సేవలు అందించడం ద్వారా, ప్రతి ఒక్కరూ స్థాయి పరిస్థితులలో ఉంటారు. ఉదాహరణగా, ఉచిత విద్య ద్వారా అన్ని వయసుల పిల్లలు సమాన అవకాశాలను పొందవచ్చు.ఉచిత పథకాలు తీసుకుంటున్నప్పుడు కొంత మంది వారు నిజంగా అర్హులు కాని వారు కూడా పొందవచ్చు. ఈ విధంగా, రుణాలపై మరియు బడ్జెట్ పై అప్రతిష్టమైన ఒత్తిడి ఉంటుంది. కొన్ని సందర్భాలలో, కొన్ని పథకాలు ప్రజలపై అధిక భారం నింపవచ్చు, లేదా కొంతమంది దుర్వినియోగం చేసుకోవచ్చు. ఉచిత సేవలు, సదా పబ్లిక్ సేవలు, అవి నాణ్యత కలిగి ఉండకపోవచ్చు. వీటిలో కేవలం మూల్యము లేకపోవడం వల్ల, సేవల నాణ్యత తగ్గిపోవచ్చు. ఎప్పుడు డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు, అందుబాటులోకి వచ్చే సేవలు కూడా బాగా నిర్వహించకపోవచ్చుప్రభుత్వం ప్రజలకు ఉచిత పథకాలను అందిస్తే, ఆ ఆర్థిక భారాన్ని ప్రభుత్వాలపై పడుతుంది. ఈ పథకాలు దీర్ఘకాలంలో ప్రభుత్వ ఖజానాను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు, మరియు పన్నులు పెంచే అవసరం రావచ్చు. అంటే, ఒకవేళ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఉచిత పథకాలు అనేక ఖర్చులను పెంచినప్పుడు, ఇది మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయవచ్చు. ఉచిత పథకాలు కొన్ని సందర్భాల్లో ప్రజలలో స్వీయ ప్రయోజనాన్ని తగ్గించవచ్చు. ఎవరైనా ఉచితంగా సేవలను పొందినప్పుడు, వారు ఆ సేవలకు బదులు మరొకటి ప్రయత్నించే ప్రయత్నం చేయకపోవచ్చు, ఇది వ్యక్తిగత ప్రగతి మరియు స్వయం సహాయాన్ని నెరవేర్చడం కోసం తగిన ప్రేరణ లేకుండా చేస్తుంది.ఉచిత పథకాలు ప్రజలకు ఉపయోగపడే మార్గాల్లో ఎంతో శక్తివంతంగా ఉండవచ్చు, కానీ అవి సరైన రీతిలో, సక్రమంగా, క్రమంగా అమలు చేయబడాలి. ఎప్పటికప్పుడు ఉచిత సేవలను అందించడం కాదు, అవి కచ్చితమైన అర్హతలకు మాత్రమే అందాలని, మరియు అవి నాణ్యతతో కూడిన సేవలు కావాలని నిర్ధారించుకోవాలి.ఉచిత పథకాలు, చాలా సందర్భాల్లో, ప్రజల జీవితాలను మెరుగుపరచడం కోసం ఎంతో కీలకమైనవి. అయితే, వీటి అమలులో కొన్ని సవాళ్లు, నాణ్యత సమస్యలు, ఆర్థిక భారాలు ఉండవచ్చు. అవి పేదరికం నుంచి?విముక్తి పొందడంలో సహాయపడగలవు, కానీ వాడుకదారులు అర్హత ఉండే వారికి మాత్రమే ఈ సేవలు అందిపుచ్చుకోవడం సమంజసం. మరో వైపు ఎంతకాలం ఉచిత పథకాలు ఇస్తూ పోతారు...ఉపాధి కల్పించలేరా?” అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కరోనా దగ్గర నుంచి వలస కార్మికులకు ఉచిత రేషన్ ఇస్తుండడాన్ని గుర్తు చేస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాల్సి ఉందని తెలిపింది. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 కింద 81 కోట్ల మందికి ఉచితంగాగానీ, రాయతీపైనగానీ రేషన్ పంపిణీ చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెప్పగా ఆశ్చర్యం వ్యక్తం చేసింది. “పన్ను చెల్లింపుదార్లనే విడిచిపెట్టారన్న మాట!” అని వ్యాఖ్యానించింది. కరోనా సమయంలో వలస కార్మికుల సమస్యలపై సుమోటోగా చేపట్టిన వ్యాజ్యంపై సోమవారం ధర్మాసనం విచారణ జరిపింది. ఓ స్వచ్ఛంద సంస్థ తరఫున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ కరోనా సమయంలో ‘ఈ-శ్రమ్’ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న వలస కార్మికులకు కూడా ఉచితంగా రేషన్ ఇచ్చారని, దాన్ని కొనసాగించాలని కోరారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ ఎంతకాలం ఉచితాలు కొనసాగిస్తారు...ఉపాధి ఎందుకు కల్పించరని కేంద్రాన్ని ప్రశ్నించింది. ప్రభుత్వ ఆదాయంలో సగభాగం ఉచిత తాయిలాలకు మిగిలిన సగభాగం ఉద్యోగుల జీతాలకు పోతున్నది. అటువంటప్పుడు అభివృద్ధి జరిగే అవకాశం ఎక్కడ ఉంటుంది. అభివృద్ధికి సంక్షేమానికి తారతమ్యం లేకుండా పోతూ ఉంది. ప్రజలు గతంలో సమష్టి ప్రయోజనాల కోసం నాయకులను డిమాండ్ చేసే వారు. అది కాలక్రమేణా వ్యక్తిగత ప్రయోజనాల వైపు మరలిపోయింది. దీనిని గ్రహించిన నాయకులు అదే దిశగా ప్రయాణం చేసి ప్రజలను వ్యక్తిగతంగా సంతృప్తి పరచడంలో తలమునకలవుతున్నారు. అయితే ఇవన్నీ ఉపశమనాలు తప్ప శాశ్వత పరిష్కారం కాదని నాయకులకు తెలుసు.

శాశ్వత పరిష్కారానికి దీర్ఘకాలిక లక్ష్యాలు ఉండాలి. అవి లేకపోతే ఎప్పటికీ పేదరికం అంతం కాదు. అయితే ఆర్థిక అసమానతలు అసాధారణంగా పెరుగుతున్న మన ఎగుడుదిగుడు సమాజంలో అట్టడుగు నుంచే బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. పైగా, మనది సంక్షేమ రాజ్యమని రాజ్యాంగంలో రాసుకున్నాం. అభివృద్ధిలో వారినీ భాగస్వాముల్ని చేసేలా సమ్మిళిత ప్రగతి అవసరం. అందుకై చేపట్టే సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ, ఆ ముసుగులో యోగ్యతలు, అర్హతలతో నిమిత్తం లేకుండా అమలు చేసే పథకాలు అమలు ఎప్పటికీ సమర్థనీయం కాదు. సమష్టి ప్రయోజనాలు కోసం చేపట్టే ఉచిత పథకాలు అన్నీ ఉత్పాదకమైన విగానే భావించాలి.

## 55 లక్షలకు కిడ్నీ.... దాతకు 5 లక్షలతో సరి

హైదరాబాద్, జనవరి 27, దరాబాద్ కిడ్నీ రాకెట్ కేసులో సంచలన విషయాలు నమోదవుతున్నాయి. సరూర్‌నగర్‌లోని అలకనంద ఆసుపత్రిపై ఆకస్మిక దాడి చేసిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. ముఠాలో కీలకంగా వ్యవహరించి పరారీలో ఉన్న ఇద్దరు వైద్యులు, నలుగురు బ్రోకర్ల కోసం గాలిస్తున్నారు. ఒక కారు, 5 లక్షల నగదు, పది ఫోన్లు, సర్జరీ సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిరుపేదలే టార్గెట్‌గా కిడ్నీ కాలాడీలు రెచ్చిపోయినట్లు పోలీసుల ఎంక్వైరీలో తేలింది. 2023 నుంచి ఇప్పటివరకూ దాదాపు 90 కిడ్నీమార్పిడి ఆపరేషన్లు చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కిడ్నీదాతలు, గ్రహీతలతోపాటు వైద్యులు, సహాయకులను తీసుకొచ్చి ఈముఠా కిడ్నీ రాకెట్ నడిపినట్లు గుర్తించారు. ఒక్కో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు 55లక్షలకు పైగా తీసుకున్నట్లు పోలీసుల ఎంక్వైరీలో తేలింది.హైదరాబాద్‌కు జనని ఆస్పత్రికి చెందిన డాక్టర్ సిద్ధంశెట్టి అవినాశ్ కు విశాఖకు చెందిన లక్ష్మణ్ పరిచయమయ్యాడు. కిడ్నీరాకెట్‌కు సహకరిస్తే? ఒక్కో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు 2.5 లక్షలు ఇస్తామని, దాతలు, గ్రహీతలు, వైద్య బృందాన్ని తామే తీసుకొస్తామని ఆఫర్ ఇవ్వడంతో కిడ్నీ రాకెట్‌కు సహకరించాడు. అవినాశ్‌కు చెందిన జనని ఆసుపత్రిలో 2023 ఏప్రిల్ నుంచి 2024 జూన్ వరకు 40-50 వరకు కిడ్నీమార్పిళ్లు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. అయితే పలు సమస్యలతో జనని ఆసుపత్రిని 2024 జూన్‌లో మూసేసిన అవినాశ్.. తర్వాత సరూర్‌నగర్ లోని అలకనంద ఆసుపత్రి ఎండీ సుమంత్‌తో టైఅప్ పెట్టుకున్నాడు. తర్వాత ఒక్కో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అవినాశ్ లక్ష, సుమంత్ లక్షన్నర చొప్పున పంచుకున్నారు. అలకనంద ఆస్పత్రిలో గతేడాది డిసెంబరులోనే దాదాపు 20కిపైగా కిడ్నీమార్పిడి ఆపరేషన్లు జరిగినట్లు తెలుస్తోంది.అంతేకాదు నగరంలోని జనని, అలకనంద, అరుణ ఆస్పత్రులతో పాటు పలు ఆస్పత్రుల్లో మొత్తంగా 90 ఆపరేషన్లు చేసిన పోలీసులు నిర్ధారించారు. కిడ్నీల దందాలో ఆరితేరిన విశాఖకు చెందిన పవన్, అతడి అనుచరుడు పూర్ణ సహాయంతో వేరు రాష్ట్రాల నుంచి వైద్యులు, సహాయకులను తీసుకొచ్చి కిడ్నీ రాకెట్ నిర్వహించారని పోలీసులు చెబుతున్నారు. ప్రధాన ముద్దాయి పవన్ కనుసన్నల్లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోనూ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసినట్లు తేల్చారు. మరోవైపు పవన్ ముఠా ఒక్కో మార్పిడికి కిడ్నీ గ్రహీతల నుంచి 55 లక్షలకుపైగా వసూలు చేసి.. దాతకు 5 లక్షలు, జనని ఆస్పత్రి నిర్వాహకుడు అవినాశ్‌కు రెండున్నర లక్ష, ఆపరేషన్ చేసిన వైద్యులకు 10 లక్షలు, థియేటర్ సహాయకులు ఐదుగురికి 30 వేల చొప్పున పంచేవారని పోలీసులు ఎంక్వైరీలో తేలింది.

## ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 27:**మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ పతాక ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏర్పడి 76 సంవత్సరాలు కావస్తుందని రాజ్యాంగంలోని హక్కుల ద్వారానే మనిషి తను మనుగడ సాగిస్తున్నాడని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని మనిషి తన హక్కుల కోసం రాజ్యాంగం తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తేళ్ళ విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు ఎం.డి సలాం, వాసు, జాడి ముకుందం, ఉప్పులేటి నరేష్, కుర్రె శ్రీనివాస్, శ్రీరామోజు సంతోష్, రాజ్ కుమార్, మర్రి దేవేందర్, కుమ్మరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ దినోత్సవం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 27:**మందమర్రి ప్రయివేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ప్రధాన మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి నివాళ్లు అర్పించి ఎలక్ట్రిషన్లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే బేధం లేకుండా అన్ని పనులనూ సులువుగా చేసుకునేందుకు కారణం థామస్ ఆల్వా ఎడిసన్ విశేష కృషి అని తెలిపారు. థామస్ ఆల్వా ఎడిషన్ బల్బుని కనిపెట్టిన జనవరి 27న ఎలక్ట్రిషన్ దినోత్సవంగా పరిగణిస్తూ ఎలక్ట్రిషన్లు అంతా పండగ లాగా ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. ఎలక్ట్రిషన్స్ అందరం ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లు పాల్గొన్నారు.

## భద్రత నియమాలు పాటిస్తేనే భద్రంగా గమ్యాన్ని చేరుతాం

### మానవ తప్పిదాలే వల్ల రోడ్డు ప్రమాదాలు

### బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 27:**రోడ్డు భద్రత నియమాలను పాటిస్తేనే భద్రంగా గమ్యాన్ని చేరుతామని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం సిఈఆర్ క్లబ్ మనమర్రిలో ఆటో డ్రైవర్లకు, ప్రైవేట్ పాఠశాలల వ్యాన్ డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు,ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి మంచిర్యాల బృందం వారు పాల్గొని తమ పాటల ద్వారా వాహనదారులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూ



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు దాటేవారు తప్పకుండా ఒక్క అక్షరం ఆగి చూసి రోడ్డు దాటాలని, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపాలని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబం మొత్తం పై ప్రభావం చూపుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, సూచించారు. లాంగ్ డ్రైవ్ చేసే డ్రైవర్లు విశ్రాంతి ప్రదేశాలలో వాహనాలు ఆపుకొని విశ్రాంతి తీసుకుని సమయస్ఫూర్తిగా వాహనాలు నడపాలని తెలిపారు. పెద్ద పెద్ద వాహన డ్రైవర్లు వాహనాలను పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్కు చేయాలని సూచించారు. రాత్రి సమయంలో వాహనాలు పార్కు చేసేటప్పుడు పార్కింగ్ లైట్లు తప్పకుండా వేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా రాత్రి సమయాలలో రోడ్లపై వాహనాలు నిలపవద్దని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ శివనీతి రాజశేఖర్, ఏఎస్ఐ మజీద్, పోలీస్ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, వాహనదారులు పాల్గొన్నారు.



## రాజకీయాల్లోకి నిశాంత్...

పాట్నా, జనవరి 27, (న్యూస్ పల్ బీహార్ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. నితీష్ కుమార్ తన కుమారుడు నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. హోలీ తర్వాత ఆయన అధికారికంగా రాజకీయాల్లోకి వస్తారని.. ఆ మేరకు ముహూర్తం నిర్ణయించినట్లు బీహార్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోందినిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావడాన్ని బీజేపీకి చెందిన మంత్రి ప్రేమ్ కుమార్ స్వాగతించారు. నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి వస్తే స్వాగతిస్తానని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, రాజకీయాల్లోకి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. నిశాంత్ కుమార్ నవ యువకుడు.. ఆయన రాక బీహార్ అభివృద్ధికి ఊపునిస్తుందన్నారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశాన్ని స్వాగతిస్తానని చెప్పారు.బీహార్ సీఎం నితీష్ కుమార్, ఆయన ధివంగత భార్య మంజు సింగ్‌ల ఏకైక కుమారుడు నిశాంత్ కుమార్. ఆయన వయసు 38 ఏళ్లు. ప్రస్తుతం ఆయన రాజకీయాలు, టీవీ డిబేట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్నారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజినీరింగ్ డిగ్రీ చదివారు.జనవరి 8న, నిశాంత్ కుమార్ తన స్వస్థలమైన భక్తియార్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తన తండ్రితో కలిసి కనిపించాడు. ఆ సమయంలో, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఏఆజ, తన తండ్రికి ఓటు వేయాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.భక్తియార్‌పూర్‌లో జరిగిన కార్యక్రమం తర్వాత, నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావచ్చని జేడీయూ సీనియర్ నాయకుడు, బీహార్ మంత్రి శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై నిశాంత్‌కుమార్‌కు పూర్తి అవగాహన ఉందని, ఆయన ప్రగతిశీల యువకుడని చెప్పారు. ఆయనలాంటి ఆలోచనలు ఉన్న యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు.

## వాహనదారుల భద్రతపై కళాకారుల ఆటపాట



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 27:** మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆటపాటను సోమవారం బి జోన్ రాజీవ్ చౌక్ సూపర్ బజారు ఏరియాల్లోని ప్రజలకు వాహన దారులకు అవగాహన కలిగించారు. వాహనదారులందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని వేగాన్ని అదుపులో ఉంచి బండి నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని వివరించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని మైనర్స్ కు వాహనాలు ఇవ్వకూడదని రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితమైన గమ్యాన్ని చేరుకోవాలని ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించారు. ఈకార్యక్రమంలో సారథి కళాకారులు టీం లీడర్ ముల్కల మురళి, సభ్యులు కొప్పర్తి రవీందర్, వెల్తురు పోశం, వరకపురం రవికుమార్, బీరుపూరి శ్రీనివాస్, కాసిపేట సంతోష్, వావిలాల నాగలక్ష్మి, చేగుంట నిరోషా, ప్రజలు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ పోనగంటి రాము కు ఘన సన్మానం





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 27**జమ్మికుంట మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ పోనగంటి రాము కు వార్డు ప్రజలు మాజీ ప్రజాప్రతినిధులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి కాంశెట్టి మల్లయ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా సేవలందించి ప్రజల మననలు పొందారాని వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. తన వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు, నిర్మించి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి సౌకర్యం కల్పించారు. మోత్కులగూడెం గ్రామానికి సంబంధించిన వైకుంఠధామం వెళ్లడానికి గతంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని దాన్ని దృష్టిలో పెట్టుకొని సిసి రోడ్డు నిర్మాణం కోసం 35 లక్షల రూపాయలు మున్సిపాలి నుండి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేపించుకొని సీసీ రోడ్డు వేసి ప్రజల సౌకర్యార్థం కోసం తీసుకొచ్చారని అన్నారు. ఐదు సంవత్సరాలుగా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎంతో సేవ చేశారాని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో పొనగంటి కొమరయ్య, పొనగంటి శ్రీధర్, కాసర్ల సతీష్, జెమిని సురేష్, సతీష్, సురేష్, రాజు ,రాము, విష్ణువర్ధన్, వార్డులోని యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

### ప్రజావాణికి 38 దరఖాస్తులు.

### నాలుగు పథకాల విజయవంతంగా అమలకు అధికారుల కృషి ప్రశంసనీయం.

### గ్రామసభల నిర్వహణలో ప్రజల సహకారం పై హర్షం వ్యక్తం.

### మేడారం సమక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ప్రజా బలం ప్రతినిధి 27 జనవరిములుగు జిల్లా.**
పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 38 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 38 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08 గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 02 ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు

అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మరియు నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను అభినందనియమన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి ఉద్యోగి కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు.

ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు బోల్తా.. 15 మందికి గాయాలు

కడప దువ్వూరు మండలం గుడిపాడు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న బస్సు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి చిత్తూరు వెళ్తుండగా ఈ బస్సుకు ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# క్రీడలు



## ఇంగ్లాండ్ ఆల్ రౌండర్‌పై కన్నేసిన కావ్య పాప




సన్‌రైజర్స్ హైదరాబాద్ గత సీజన్లో తృటిలో టైటిల్ కోల్పోయింది. కానీ ప్యాట్ కమిన్స్ కెప్టెన్సీలో ఆ జట్టు పూర్తిగా బలంగా తయారైంది. అంతేకాదు గత సీజన్ తో ఆ జట్టు అభిమానుల ఫాలోయింగ్ మరియు బ్రాండ్ విలువను భారీగా పెంచుకుంది. వచ్చే సీజన్ కోసం ఫ్రాంచైజీ మరింత ప్రణాళికతో ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే జట్టులో ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ మరియు కెప్టెన్ పాట్ కమిన్స్ రూపంలో బలమైన విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. కమిన్స్ ఆల్‌రౌండర్ అయినప్పటికీ బ్యాటింగ్ విషయానికి వస్తే అతనిపై నమ్మకం పెట్టుకోలేం. అయితే ఇంగ్లాండ్‌కు చెందిన బ్రైడెన్ కార్స్ వచ్చే సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కీలక పాత్ర పోషించే అవకాశం కనిపిస్తుంది. బ్రైడెన్ కార్స్ ను హైదరాబాద్ జట్టు కోటి రూపాయలకు దక్కించుకుంది. కాగా బ్రైడెన్ కార్స్ ఆల్ రౌండర్ గా టీమిండియాపై సత్తా చాటుతున్నాడు. టీమిండియాతో జరుగుతున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బ్రేడెన్ కార్సేను జట్టులోకి తీసుకున్నారు. రెండో టి20లో జట్టులోకి వచ్చిన బ్రైడెన్ కార్స్ సెలెక్టర్ల నమ్మకాన్ని నిలబెట్టాడు. మొదట బ్యాట్ తో విధ్వంసం సృష్టించాడు. ఆ తర్వాత బంతితో టీమిండియా ఆధిపత్యం చెలాయించాడు. ఇన్నింగ్స్ లో కర్స్ 17 బంతుల్లో 3 సిక్సర్లు బాది 31 పరుగులు చేశాడు. 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. బ్రైడెన్ కార్స్ ఈ అద్భుత ప్రదర్శనతో సన్ రైజర్స్ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేస్తుంది.వచ్చే సీజన్లో బ్రైడెన్ కార్స్ సేవలను మరింత ఎక్కువగా వినియోగించుకోవాలని భావిస్తుంది. అతనికి కాస్త సపోర్ట్ ఇస్తే జట్టును విజయతీరాలకు చేరుస్తాడని కావ్య మారన్ భావిస్తుంది. టీమ్ ఇండియాతో జరగబోయే మ్యాచ్‌లతోపాటు వచ్చే ఐపీఎల్ లో బ్రైడన్ ఎలాంటి అద్భుతాలు చేస్తాడోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటె బ్రైడెన్ కార్స్ ఇంగ్లండ్ తరఫున 5 టీ20ల్లో కార్సే 9 వికెట్లు పడగొట్టాడు. 3 ఇన్నింగ్స్‌ల్లో ఒకసారి నాటౌట్‌గా ఉండగా 31 పరుగులు చేశాడు. ఓవరాల్ టీ20 క్రికెట్లో ఈ ఆటగాడు 79 మ్యాచ్‌ల్లో 47 వికెట్లతో పాటు 777 పరుగులు చేశాడు. అంతేకాదు బ్రైడెన్ కార్స్ బ్యాటింగ్ స్ట్రైక్ రేట్ 141 పైనే ఉంది.

## సిన్నర్.. మళ్లీ విన్నర్



టాప్ సీడ్ జానిక్ సిన్నర్ అంచనాలను నిలబెట్టుకున్నాడు. వరుసగా రెండో ఏడాదీ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో సిన్నర్ (ఇటలీ) 6-3, 7-6 (4) 6-3తో రెండో సీడ్ అలెగ్జాండ్ జ్వెరేవ్ (జర్మనీ)ని చిత్తు చేశాడు. తద్వారా 23 ఏళ్ల సిన్నర్.. 1992-93లో జిమ్ కొరియర్ తర్వాత పిన్న వయస్సులో వరుసగా రెండుసార్లు మెల్‌బోర్న్ పార్క్ విజేతగా నిలిచిన రికార్డును అందుకున్నాడు. మరోవైపు మూడో గ్రాండ్‌స్లామ్ ఫైనల్లోనూ జ్వెరేవ్‌కు ఓటమి తప్పలేదు. ఇంతకుముందు 2020 యూఎస్ ఓపెన్, 2024 ఫ్రెంచ్ ఓపెన్ తుదిపోరులో జర్మనీ ఆటగాడికి నిరాశే ఎదురైంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ పోరులో నెం.1, నెం.2 సీడెడ్‌లు తలపడడం 2019 తర్వాత ఇదే తొలిసారి. ఆ సంవత్సరం నెం.1 నొవాక్ జొకోవిచ్ కూడా వరుస సెట్లలో నెం.2 రఫెల్ నడాల్‌ను ఓడించడం గమనార్హం. 2024 ప్రారంభం నుంచి సిన్నర్ ఐదు ప్రధాన టోర్నీలలో మూడింటిలో టైటిళ్లు కైవసం చేసుకున్నాడు. ఇందులో నిరుటి యూఎస్ ఓపెన్ కూడా ఉంది. ఇక ఈ సమయంలో జానిక్ గెలుపోటముల రికార్డు 80-6కాగా మొత్తం తొమ్మిది టోర్నీలలో విజేతగా నిలిచాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్ సహా గత 21 మ్యాచ్‌ల్లో వరుస విజయాలు సాధిస్తూ వచ్చాడు. ఇంకా..ఓపెన్ ఎరా (1968లో ప్రారంభం)లో.. కెరీర్ ఆరంభంలో ఆడిన 3 గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లోనూ నెగ్గిన ఎనిమిదో ఆటగాడిగా జానిక్ చరిత్ర సృష్టించాడు. మ్యాచ్ ప్రారంభం నుంచే జానిక్ సిన్నర్ జోరు కనబర్చాడు. అద్భుతమైన పవర్, నెట్ ప్లేతో జ్వెరేవ్‌ను బెంబేలెత్తించాడు. అయితే రెండో సెట్లో జ్వెరేవ్ కొంతమేర సిన్నర్‌ను ప్రతిఘటించాడు. ఇక..కోర్టు నలుమూలలనుంచి షాట్లు సంధించిన జానిక్ సులువుగా మొదటి సెట్ నెగ్గాడు. జ్వెరేవ్ పుంజుకొని పోరాడడంతో రెండో సెట్ ఉత్కంఠ భరితమైంది. రెండో సెట్‌లో ఓ దశలో జ్వెరేవ్ 5-4తో ముందంజలో నిలిచాడు. కానీ తేరుకున్న సిన్నర్ వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 5-5తో స్కోరు సమం చేయడంతోపాటు సెట్‌ను టైబ్రేకర్‌కు మళ్లించాడు. టైబ్రేకర్‌లో తిరుగులేని స్థితిలో నిలిచి సెట్‌ను చేజిక్కించుకున్నాడు. అదే ఊపుతో మూడో సెట్‌లో మ్యాచ్‌లో జయకేతనం ఎగుర వేశాడు. 2 గంటల 42 నిమిషాల ఈ మ్యాచ్‌లో జ్వెరేవ్ 12 ఏస్‌లు సంధించగా, జానిక్ ఆరింటికే పరిమితమయ్యాడు. ఇద్దరూ చెరో రెండు డబుల్‌ఫాల్ట్‌లు చేయగా, విన్నర్లలో ప్రత్యర్థి (25)పై జానిక్ (32) ఆధిక్యం చూపాడు.

## టీమిండియా జైత్రయాత్ర



మహిళల అండర్19 టి20 ప్రపంచకప్‌లో భారత్ వరుసగా నాలుగో విజయం సాధించింది. ఆదివారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 8 వికెట్ల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. భారత బౌలర్లు మరోసారి అద్భుత బౌలింగ్‌తో జట్టును గెలిపించారు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 64 పరుగులు మాత్రమే చేసింది. ఆరంభం నుంచే భారత బౌలర్లు కచ్చితమైన లైన్ అండ్ లెన్త్‌తో బౌలింగ్ చేస్తూ బంగ్లా బ్యాటర్లను కట్టడి చేశారు. వైష్ణవి శర్మ మరోసారి అద్భుత బౌలింగ్‌తో అలరించింది. పొదుపుగా బౌలింగ్ చేయడమే కాకుండా వరుస క్రమంలో వికెట్లను తీస్తూ ప్రత్యర్థి టీమ్ బ్యాటర్లను హడలెత్తించింది. వైష్ణవి శర్మ చిరస్మరణీయ బౌలింగ్‌ను కనబరచడంతో బంగ్లాదేశ్ తక్కువ స్కోరుకే పరిమితం కాక తప్పలేదు. భారత బౌలర్లలో వైష్ణవి మూడు, షబ్నమ్, జోషిత,త్రిష తలో వికెట్ పడగొట్టారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 7.1 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. తెలుగు అమ్మాయి గొంగడి త్రిష అద్భుత బ్యాటింగ్‌తో జట్టును గెలిపించింది. బంగ్లా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న త్రిష 31 బంతుల్లో 8 ఫోర్లతో 40 పరుగులు చేసి టీమ్ విజయంలో కీలక పాత్ర పోషించింది. సానికా చాల్కే 11(నాటౌట్) తనవంతు పాత్ర పోషించింది. భారత్ తన తర్వాతి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌తో తలపడుతుంది.

## కెప్టెన్సీ వద్దన్న కింగ్ కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ చాన్నాళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. రంజీ ట్రోఫీలో భాగంగా కోహ్లీ ఢిల్లీ జట్టుకు ప్రాతినిధ్యం వహించబోతున్నాడు. ఢిల్లీ జనవరి 30 నుంచి రైల్వేస్‌తో తన చివరి లీగ్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే మెడ నొప్పి కారణంగా సౌరాష్ట్రతో జరిగిన మొదటి మ్యాచ్‌కు కోహ్లీ దూరమైన విషయం తెలిసిందే. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్నెస్ సాధించినట్లు బీసీసీఐ పేర్కొంది. దీంతో విరాట్ రంజీ ఆడేందుకు సిద్ధమయ్యాడు. కోహ్లీపై ఉన్న అభిమానం కారణంగా ఢిల్లీ క్రికెట్ బోర్డు కోహ్లీకి సారథ్య బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించుకుంది. కానీ కోహ్లీ ఆటపై మాత్రమే దృష్టి పెట్టాలని అనుకున్నాడు. కెప్టెన్సీ పగ్గాలు చేపడితే తన ఆటకు ఆటంకం కలిగే అవకాశం ఉందని కింగ్ భావించి కెప్టెన్సీని సున్నితంగానే తిరస్కరించినట్లు సమాచారం. మరోవైపు రోహిత్ శర్మ ఇప్పటికే రంజీలోకి ప్రవేశించాడు. కానీ శర్మ ఆటలో ఎలాంటి మార్పు కనిపించలేదు. జమ్మూకశ్మీర్‌తో జరిగిన మ్యాచ్‌లో హిట్‌మన్ తొలి ఇన్నింగ్స్‌లో 3 పరుగులకే అవుట్ అయ్యాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. రెండో ఇన్నింగ్స్‌లో రోహిత్ 2 ఫోర్లు, 3 సిక్సర్లు బాది 28 పరుగులు చేశాడు. ఓ దశలో రోహిత్ బ్యాటింగ్ చూసి ఫ్యాన్స్ తబ్బుబ్బిపోయారు. కానీ రోహిత్ మరోసారి నిరాశపరుస్తూ 28 పరుగులకే ఇన్నింగ్స్ ముగించేశాడు.ఇకపోతే విరాట్ కోహ్లీ కూడా బ్యాడ్ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ ప్రదర్శన తీవ్రంగా నిరాశపరిచింది. పెర్త్ వేదికగా సెంచరీ చేసినప్పటికీ ఆ దూకుడును కొనసాగించలేకపోయాడు. 5 మ్యాచ్‌ల్లో కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చేజారడానికి రోహిత్, కోహ్లీలే కారణమన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ సీనియర్ ఆటగాళ్లకు కీలక ఆదేశాలిచ్చింది. అంతర్జాతీయ ఆటగాళ్లందరూ దేశవాళీలో పాల్గొనాలని తేల్చి చెప్పింది. దీంతో కోహ్లీ, రోహిత్ దాదాపు పదేళ్ల తర్వాత రంజీలో ఆడేందుకు సిద్ధమయ్యారు. విరాట్.. రోహిత్ శర్మతో పాటు రిషబ్ పంత్, రవీంద్ర జడేజాతో సహా దాదాపు అందరు స్టార్ క్రికెటర్లు ప్రస్తుతం రంజీ ఆడుతున్నారు.

## సూపర్ స్టార్ దొరికాడు
## మూడు ఫార్మాట్లలో అవకాశం కల్పించాలి



సాహసోపేతమైన ఇన్నింగ్స్ తిలక్ వర్మ ఆడడంతో రెండో టి20లో భారత జట్టు ఘన విజయం సాధించింది. 166 పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు 19.2 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి చేధించింది. తిలక్ వర్మ 72 పరుగులు చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. తిలక్ వర్మను భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టి20లో గొప్ప పరిపక్వత సాధించారన్నారు. టీమిండియాకు గొప్ప బ్యాట్స్‌మెన్ దొరికాడని, తిలక్ టి20 ప్లేయర్ మాత్రమే కాదని, మూడు ఫార్మాట్ ఆడే సత్తా ఉందని అంబటి రాయుడు మెచ్చుకున్నారు. తిలక్‌పై మేనేజ్‌మెంట్, కెప్టెన్, కోచ్ పెట్టుకున్న నమ్మకానికి న్యాయం చేశాడని పేర్కొన్నారు. గత నాలుగు ఇన్నింగ్స్‌లలో గొప్పగా రాణించాడని కొనియాడారు. ప్రతి ఫార్మాట్‌కు తిలక్‌కు అవకాశాలు ఇవ్వడంతో మద్దతుగా నిలవాలని సలహా ఇచ్చాడు. హైదరాబాద్‌కు ఆడుతున్నప్పటి నుంచి తిలక్ వర్మ ఆటను చూస్తున్నానని వివరణ ఇచ్చారు. అతడు సూపర్ స్టార్ క్రికెటర్‌గా ఎదుగుతాడన్నారు. మూడో టి20 మ్యాచ్ జనవరి 28న రాజ్‌కోట్‌లో ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగనుంది. ఐదు టి20 సిరీస్‌లో మూడో మ్యాచ్ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని చూస్తుందన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గౌతమ్

## పోలీసుల గౌరవ వందనం, అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 26:** మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు.

ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శామీర్పేటలోని కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. డి సి పి కోటిరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కలెక్టరు తెలియజేశారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధిలో ముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ గౌతమ్ ప్రశంసాపత్రాలను అందచేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.



ఈ కార్యక్రమంలో మేడ్చల్ డి సి పి కోటిరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్రెడ్డి, , జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా కలెక్టరేట్ ఏవో రాంమోహన్రావు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్

## అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

## హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## ఉత్తమ ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంస పత్రాల అందజేత



**రాజన్న సిరిసిల్లజిల్లా, జనవరి -26 (ప్రజాబలం ప్రతినిధి)** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్యాంప్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి పనులు, వివిధ పథకాల సందేశాన్ని కలెక్టర్ వివరించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి, అభినందించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ప్రతిష్టాత్మక పథకాల పై సీఎం వివరణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్టుదేవ్ వర్మ ఇచ్చిన 'తేనీటి విందు'

రాజ్ భవన్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గౌరవ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్టుదేవ్ వర్మ గారు ఇచ్చిన 'తేనీటి విందు' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డిబీ గౌరవ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు యాక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్బీ గౌరవ కేంద్ర బొగ్గు మరియు గనుల మంత్రి, శ్రీ జి కిషన్ రెడ్డిబీ కన్హా శాంతివనం వ్యవస్థాపకులు కమలేష్ డి పటేల్బీ గౌరవ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులుబీ పలువురు ఎంపీలుబీ ఎమ్మెల్యేలుబీ ఉన్నతాధికారులుబీ అనేక మంది రాష్ట్ర ప్రముఖులు హాజరయ్యారు.

ముందుగా, ఈ కార్యక్రమంలో 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' కు ఎంపికైన సభ్యులకు గవర్నరు గారి చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది.

గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులకు ఎంపికైన సభ్యుల వివరములు:

ప్రత్యేక జీవితకాల సాఫల్య పురస్కారం:

1. డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్., (పర్యావరణ పరిరక్షణ)

వ్యక్తిగత విభాగము:

2. శ్రీ దుశర్ల సత్యనారాయణ (పర్యావరణ పరిరక్షణ)
3. శ్రీ అరికపూడి రఘు (వికలాంగుల సంక్షేమం)
4. %వీం%. జీవన్జీ దీప్తి (ఆటలు మరియు క్రీడలు)
5. శ్రీమతి పి.బి. కృష్ణ భారతి (సంస్కృతి)
6. ప్రొఫెసర్ యం. పాండు రంగారావు (సంస్కృతి)

సంస్థాగత విభాగము:

7. ధ్రువాంశ్ ఆర్గనైజేషన్ (పర్యావరణ పరిరక్షణ)
8. ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ (వికలాంగుల సంక్షేమం)
9. ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఆటలు మరియు క్రీడలు)
10. సంస్కృతి ఫౌండేషన్ (సంస్కృతి)

# రాజన్న సిరిసిల్ల జిల్లా గణతంత్ర దిన వేడుకలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందేశం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి -26 (ప్రజాబలం ప్రతినిధి)** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా విచ్చేసిన అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మీ ముందు వివరిస్తున్నాను. నేటి నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేస్తూ, నూతన రేషన్ కార్డులు అందచేయనున్నది.

రైతు రుణ మాఫీ నాలుగు విడుతల్లో 44 వేల 620 మంది రైతులకు 352 కోట్ల 74 లక్షల రుణమాఫీ చేయడం జరిగింది.

మహాలక్ష్మి పథకం జిల్లాలో సుమారు రూ.73 కోట్ల 41 లక్షల విలువ గల 1 కోటి 95 లక్షల మంది మహిళలు జీరో టికెట్లపై ప్రయాణం చేశారు.

ఇందిరా మహిళా శక్తి మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా "ఇందిరా మహిళా శక్తి" పేరుతో పథకానికి ప్రజా పభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు మన జిల్లాలో 3 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించుకొని, విజయవంతంగా నిర్వహించుచున్నాము.

500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 93 వేల 104 మంది కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో 7 కోట్ల 35 లక్షల 39 వేల రూపాయల సబ్సిడీ సొమ్ము జమచేయడం జరిగింది.

గృహజ్యోతి కింద మార్చి 1, 2024 నుంచి డిసెంబర్ 2024 వరకు 9 లక్షల 44 వేల 834 జీరో బిల్లులు జారీ చేయడం జరిగింది. ప్రభుత్వం 36 కోట్ల 36 లక్షల రూపాయలను చెల్లించడం జరిగింది.

ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది.

సీఎం చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శ్రీకారం రూ.900 కోట్లకు పైగా పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రూ. 75 కోట్లతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ప్రజారోగ్యానికి భరోసా జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల ద్వారా మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడం జరుగుతుంది. ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సహాయాన్ని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగింది. చందుర్తి, పెద్ద లింగాపూర్ లో పీహెచ్ సీలు ప్రారంభించాం, ఆరోగ్య శ్రీ ద్వారా 13 వేల 861 మంది రోగులకు 33 కోట్ల 63 లక్షల 24 వేల విలువైన వైద్య సేవలు అందించడం జరిగింది.

నెరవేరిన నేతన్నల కల సిరిసిల్లలోని నేతన్నలకు నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలు అమలు చేస్తున్నది. వివిధ ప్రభుత్వ శాఖల క్లాత్ ఆర్డర్ పెండింగ్ బకాయిలు రూ 379.85 కోట్లను చెల్లించి, అలాగే 66 లక్షల ఆర్వీఎం క్లాత్ ఆర్డర్ కేటాయించడం జరిగింది. రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ విజయవంతంగా కొనసాగుతుంది. స్వశక్తి సంఘాల్లోని మహిళలకు ఒకే రకమైన 4.56 కోట్ల మీటర్ల చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల నేత పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అందించింది.

ప్రభుత్వ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి శిక్షణ: ప్రజా ప్రభుత్వం ఐటీఐలను అడ్వాన్స్డ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నది. జిల్లాలోని 546 ప్రభుత్వ విద్యా సంస్థల్లో 50 వేల 346 మంది విద్యార్థులు చదువుతున్నారు. 13 కస్తుర్బాగాంధీ విద్యాలయాల్లో 3 వేలకు పైగా విద్యార్థులకు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సు, ఎంసెట్ ఇతర పోటీ పరీక్షల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ హాస్టల్ లలో డైట్, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం భారీగా పెంచడం జరిగింది. కామన్ డైట్ ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతున్నది. పెండింగ్ సాగునీటి ప్రాజెక్ట్ లపై దృష్టి జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్ట్ లపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని ప్రకటించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 9,10, 11, 12 పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

100 శాతం సర్వే పూర్తి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1 వేయి 531 ఎన్యుమరేషన్ బ్లాక్ ల పరిధిలో 1,92,432 ఇండ్లు సర్వే సకాలంలో పూర్తి చేశాము.

సన్నాలకు 500 బోనస్ జిల్లాలో 248 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 37 వేల 398 మంది రైతుల నుంచి 2 లక్షల 11 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ.490 కోట్లు చెల్లించడం జరిగింది. అలాగే 12 వందల మంది రైతుల నుంచి 6 వేలకు పైగా మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం సేకరించి, రూ. 3 కోట్ల 8 లక్షల రూపాయలు 500 అదనపు బోనస్ కింద చెల్లించడం జరిగింది.

ప్రజాపాలన ఉత్సవాలు ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సోమవారం ప్రజావాణిలో విజ్ఞప్తులు స్వీకరించి, వాటిని పరిష్కరిస్తున్నాం. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంతోపాటు అన్ని మండలాల్లో ప్రత్యేక సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్లు కల్లు గీత కార్మికులు చెట్టు నుంచి పడి ప్రమాదాల బారిన పడకుండా ఐఐటీ హైదరాబాద్ అభివృద్ధి చేసిన కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్ గీత కార్మికులందరికీ ఉచితంగా అందజేస్తున్నాం. జిల్లాలో ఇప్పటికే 400 మందికి కిట్లు అందించాం.

ఉచిత చేప పిల్లల పంపిణీ 2024-25 సంవత్సరానికి గానూ జిల్లాలోని వివిధ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని 440 చెరువుల్లో 70.58 లక్షల చేప పిల్లలను 100 శాతం సబ్సిడీపై లక్ష్యానికి గాను 43.69 లక్షల చేప పిల్లలను నీటిలో విడుదల చేశారు.

రోడ్లకు మహర్దశ జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖకు పలు రోడ్ల నిర్మాణానికి రూ. 18 కోట్ల సీఆర్ఆర్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

దివ్య"మైన ఉపాధి ఆర్థిక పునరావాసం కింద దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ బంక్ నిర్మించగా, జిల్లా అధికార యంత్రాంగం ఆద్వర్యంలో 24 మంది దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఉపాధి పొందుతున్నారు. 322 మంది దివ్యాంగులకు 674 సహాయ ఉపకరణాలు పంపిణి చేయడం జరిగింది.

యువతకు ఉద్యోగాలు జిల్లాలో 12 జాబ్ మేళాలు నిర్వహించి 1 వేయి 500 మంది నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించడం జరిగింది. దాదాపు 136 మంది స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, బాషా పండితులు, పీఈటీల పోస్ట్ లు, గ్రూప్ -4 కింద 124 మంది పోస్ట్ లు భర్తీ చేయడం జరిగింది.

జిల్లాలోని వివిధ శాఖల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నాం. నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంతో పాటు వాటి విజయవంతానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తున్న జిల్లా అధికారులందరికీ, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ సమాచారాన్ని నిరంతరం చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. గణతంత్ర వేడుకల సందర్భంగా మీఅందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగించారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## ప్రతిష్టాత్మక నాలుగు పథకాలు అమలు

## శభాష్ పల్లి లో ప్రారంభించిన విప్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి-26 (ప్రజాబలం ప్రతినిధి)**అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆదే శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం శభాష్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై లబ్దిదారులకు అందజేశారు.

అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళు , నూతన రేషన్ కార్డుల పంపిణీని గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఇల్లు రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకా ఆయా గ్రామాల్లో పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ ఎంపీడీవో మల్హోత్రా తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు సమర్ధవంతంగా కృషి

## మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ స్టేడియంలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ నియోజకవర్గం జనవరి 26 ప్రజాబలం ప్రతినిధి :-** నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లాoంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.

ఆదివారం, జిల్లా కేంద్రంలోని
మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ గల మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ఏఎస్పీ మహేందర్ వివిధ శాఖల అధికారు లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతిపై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు.

ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ఎస్పీ ఉదయ్ కుమార్,అడిషనల్ కలెక్టర్ నగేష్ కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు శాఖల శకటాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించేందుకు క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు గాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు.

(ఇందు వెంట సందేశం ప్రతిని జతపరచనైనది)

భారతదేశం గణతంత్ర దేశముగా ఏర్పడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా విచ్చేసిన స్వాతంత్ర సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా పౌరులకు, అధికారులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు నా నమస్కారాలు మరియు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలని డాఎం శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి అధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన,గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి 26-01-1950 రోజున మనకు అందించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన ఆ మహనీయులను గుర్తుచేసుకొనుట మన భాద్యత. అని అన్నారు.

తెలంగాణా రాష్ట్ర సాధనలో ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైనారు, వారి త్యాగాలను ఈ రాష్ట్రము ఎప్పటికి మరువదు. సాధించిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని గౌరవ ప్రజా ప్రతినిధుల, అధికారుల, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాల అమలులో మెదక్ జిల్లా ఎప్పుడు ముందడుగులోనే ఉంటుందని తెలియజేయడానికి చాలా సంతోషిస్తున్నాను. అని వివరించారు. ఈ సందర్భముగా కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా ప్రగతిని, సంక్షేమ పథకాలను వివరించారు.

మహాలక్ష్మి (%=జ% ) ఆర్టీసీ ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 కోటి 83 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 62 కోట్ల 44 లక్షల రూపాయల లబ్ది చేకూరింది. అని అన్నారు.

గృహజ్యోతి- గృహజ్యోతి కార్యక్రమం 200 ద్వారా యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకుంటున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంది. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 536 మంది వినియోగదారులకు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 41 కోట్ల 69 లక్షల సబ్సిడి అందజేసింది అన్నారు.

రైతు భరోసా

రైతు భరోసా పథకం ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు అయిదు వేల రూపాయల చొప్పున, యాసంగి 2023-24 సంవత్సరమునకు గాను మొత్తం 2,63,933 మంది రైతుల ఖాతాల్లో 194 కోట్ల 54 లక్షల రూపాయలు జమ కావడం జరిగింది. ఈ రోజు నుండి ఈ పథకం ద్వారా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు సంవత్సరానికి ప్రతి ఎకరాకు 12000/- రూపాయల చొప్పున, అంటే ప్రతి సీజన్ కు 6000/- రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది.

రైతు రుణమాఫీ దేశంలో ఎన్నడు జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫిచేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2 లక్షల రూపాయలు వరకు ఏకకాలంలో ఋణ మాఫీ చేయడంతో రాష్ట్రంలోని రైతాంగం నేడు పండగ జరుపుకుంటుంది. మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 82 వేల 294 మంది రైతన్నలకు 604 కోట్ల 21 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలుచేయడంతో పాటు, ఈ పథకం ద్వారా పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 14 వేల 989 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 36 కోట్ల 85 లక్షల రూపాయలు ఖర్చు చేసింది. అని చెప్పారు.

పౌరసరఫరాల శాఖ

500 రూపాయలకే వంట గ్యాస్‌లి

ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 25 వేల 998 మంది వినియోగదారులకు 3 లక్షల 88 వేల 411 గ్యాస్ సిలిండర్లు పంపిణి చేయడం జరిగింది. దీనికిగాను ప్రభుత్వం 10 కోట్ల 96 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది అన్నారు

ధాన్యం కొనుగోలు మరియు సన్నాలకు రూ.500 బోనస్

జిల్లాలో వానాకాలం 2024-25 సీజన్లో ధాన్యం కొనుగోలు కోసం 92 సన్న ధాన్యం మరియు 404 దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం అయినది. జిల్లాలో ఇప్పటివరకు 2,37,603 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మరియు 53,659 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం రైతుల నుండి సేకరించటం జరిగింది. ఈ రోజు వరకు 675.73 కోట్ల రూపాయలు 70,977 మంది రైతుల ఖాతాలలో జమ చేయటం జరిగింది. సన్న ధాన్యం అదనపు ప్రయోజనం కింద 12872 రైతులకు క్వింటాలు కి రూ.500/- ప్రకారం రూ.26.83 కోట్లు అదనంగా జమ చేయటం జరిగిందన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఈ పథకం కోసం జిల్లాలో సుమారుగా 1,91,100 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇందుకు గాను %ూ్రా% ద్వారా సర్వే నిర్వహించి 100% పూర్తి చేయడం జరిగినది. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామాలలో మరియు మునిసిపాలిటిలలో గ్రామా సభలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేసి ఇళ్ళను కేటాయించడం జరుగుతుంది. ఈ పథకాన్ని మన జిల్లాలో ఈ రోజు ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ

ఈ ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగుకు గానూ 2000 ఎకరాల లక్ష్యం కాగా ఇప్పటి వరకు 117 మంది రైతులచే 401 ఎకరాల విస్తీర్ణములో 60 లక్షల 95 వేల రూపాయల సబ్సిడీతో ఆయిల్ పామ్ తోటల సాగు చేపట్టడం జరిగినది. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా 743 మంది రైతులకు 1757 ఎకరాల విస్తీర్ణములో బిందు మరియు తుంపర సేద్య పరికరాలను 4 కోట్ల 43 లక్షల సబ్సిడీ అందించడం జరిగింది.

విద్య

జిల్లాలో 562 పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 20 కోట్ల 62 లక్షల రూపాయల వ్యయంతో మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగినది. జిల్లాలోని 904 పాఠశాలలకు మరుగుదొడ్లు శుభ్రం చేసుకోవడానికి, పాఠశాల పరిసరాలను శుభ్రం చేయుటకు మరియు మొక్కలకు నీరు అందించడం గాను ప్రతి పాఠశాలకి స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్స్ క్రింద ఇప్పటివరకు 1 కోటి 52 లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. అలాగే జిల్లాలో %ాజ, ా, దీజ%, మైనారిటీ మరియు ఇతర రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ లలో రివైజుడ్ డైట్ మెనూ పాటించడం జరుగుతుంది. ఇందుకుగాను ప్రభుత్వం డైట్ చార్జీలను 40% మరియు కాస్మోటిక్ చార్జీలను గతములో కంటే 3 రెట్లు పెంచడం జరిగింది.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

జిల్లాలో చేయూత పించండ్ల పథకం ద్వారా 1 లక్ష 15 వేల మంది లబ్దిదారులకు 254 కోట్ల రూపాయలు పించండ్లు పంపిణి చేయడం జరిగింది.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూమి లేని వ్యవసాయ ఉపాది హామీ కూలిదారులకు జీవనబృతి కొరకు 14 వేల మంది లబ్దిదారుల జాబితా నుండి అర్హత మేరకు గ్రామ సభ తీర్మాణముతో ప్రతి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా లబ్ది చేకూర్చేందుకు ప్రణాళికలు చేయడమైనదని చెప్పారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజి ద్వారా 10 వేల 664 సంఘాలకు 592 కోట్ల రూపాయల లక్ష్యం కాగ ఇప్పటివరకు 5 వేల 645 సంఘాలకు 470 కోట్ల 95 లక్షల రూపాయల ఋణాలు అందించడం జరిగింది.

జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 40 లక్షల 65 వేల పని దినాలు కల్పిస్తూ 88 కోట్ల 83 లక్షల రూపాయల కూలి డబ్బులు చెల్లించడం జరిగింది. 2025-26 సంవత్సరమునకు గాను 469 నర్సరీలలో 28 లక్షల 24 వేల మొక్కలు పెంచడం జరుగుతుందన్నారు.

మెప్మా ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 399 సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 40 కోట్ల 26 లక్షల రూపాయల లక్ష్యము కాగా ఇప్పటివరకు 368 సంఘాలకు 49 కోట్ల 80 లక్షల రూపాయల రుణాన్ని మంజూరి చేయడం జరిగింది మరియు 1140 మహిళా సంఘాలకు 1 కోటి 9 లక్షల రూపాయల వడ్డీలేని రుణాలు మంజూరి చేయడం జరిగింది. ఇందిరా మహిళా శక్తిలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు గ్రామాలలోని 696 సంఘాలకు 34 వేల 800 పెరటి కోళ్ళ పెంపకం చేపట్టడం జరిగింది.

అటవీ శాఖ

జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా 34 లక్షల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటివరకు 35 లక్షల మొక్కలు నాటడం జరిగింది.

విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటులు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాదించడం జరిగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను.

శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నులుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్, రెవిన్యూ, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ గ్రామంలో అర్హులను మీరే గుర్తించాలి

## ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు





**ప్రజా బలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 26:** మీ గ్రామంలో అర్హులు ఎవరు, అనర్హులు ఎవరు అనేది మీకంటే బాగా ఎవరికి తెలియదు, అందుకే గ్రామ సభలు ఏర్పాటు చేసి అనర్హులను తొలగించి, అర్హులను గుర్తించే బాధ్యత గ్రామస్తులైన మీ పైనే ఉన్నదని ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అన్నారు. ఆదివారం ఘట్కేసర్ మండలంలోని ఘణపూర్ గ్రామంలో ప్రభుత్వం అందించే ఫ్లాగ్ షిప్ పథకాల లబ్దిదారులకు అందించే కార్యక్రమానికి ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ స్పెషల్ ఆఫీసర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ సలహాదారు కేశవరావును సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు మాట్లాడుతూ మీ గ్రామంలో అర్హులను మీరే గుర్తించాలని అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, అనర్హులను గుర్తించి అధికారులకు తెలియజేయాలని గ్రామస్తులను కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రజా పాలన లో మీరు భాగస్వాములు కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అయిన సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ విడతలో పథకాలురాని వారు నిరాశ చెందవద్దని, తరువాత కూడా అర్హులైన వారు ప్రజాపాలన కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఆ దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకొని అందులో కూడా అర్హులైన వారికి తప్పకుండా సంక్షేమ పథకాలు అందిస్తామని స్పష్టం చేసారు. అర్హులైన వారికి లబ్ది చేకూర్చే వరకు అధికారులు పనిచేస్తారని తెలిపారు.

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా 4 ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ మంజూరు ఇవ్వడంఈరోజు నుండి ప్రారంభమైందని అన్నారు. ఘణపూర్ గ్రామంలోఈరోజురైతు భరోసా 117 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 17 మందికి ఇందిరమ్మ ఇళ్లు 117 మందికి,రేషన్ కార్డులు 176 మందికి మొత్తం 427 మంది అర్హులైన లబ్దిదారులకుఈ మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయఅధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరాల అధికారి సుగుణబాయి, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా పరిశ్రమల అధికారి ప్రశాంత్, హౌజింగ్ఈఈ రమణ మూర్తి, ఘట్కేసర్ తహాసీల్దారు, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా లోని మేడ్చెల్ మండలంలో సోమారం గ్రామంలో, శామీర్ పేట మండలంలో పొన్నాల, కీసర మండలంలో బోగారం, మూడుచింతలపల్లిలో కేశవరం గ్రామాలలోఈరోజు 4 ఫ్లాగ్ షిప్ పథకాలను ప్రారంభంచారు. కీసర మండలంలో బోగారం లో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడి అర్హులకు మంజూరు పత్రాలు అందజేసారు.

## నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎన్ టి ఆర్ పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధికారులు,పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన,జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య,విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం,నీటి పారుదల,మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలులి రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నె తెచ్చారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జెండాను ఆవిష్కరించి చిన్నారులకు నోటుబుక్స్, పెన్నులను బహుకరించారు.

ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఎస్పీ జానకి షర్మిళ అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్ మహంతి, రాజేష్ మీనా,ఉపేంద్రా రెడ్డి, ఇతర అధికారులు,సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు

# అంగ రంగ వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, ఉదయపు ఫలహారం వితరణ



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి:** మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని ఆల్కాపుర్ రోడ్డు నంబర్ 25 లో గల మహాత్మా గాంధీ పార్కులో వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు ఉపేంద్రనాథ్ రెడ్డి బొమ్ము ఆధ్వర్యంలో భారత దేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా, ఘనంగా నిర్వహించడం, విచ్చేసిన అతిథిలందరికి ఉదయపు ఫలహారం వితరణ జేయడం, కార్యక్రమంలో పూర్తి సహకారన్నందించిన స్థానిక కౌన్సిలర్లు ఆలస్యం నవీన్ కుమార్, బిట్లు పద్మారావు, శ్రీకాంత్ స్వామిలను గౌరవ ప్రథమంగా సన్మానించడంతో పాటు అలకాపూర్ టౌన్షిప్ (అటర్వా) సంస్థను స్థాపించి మొదటి నుండి అభివృద్ధి బాటలో మణికొండకే మణిరత్నంగా టౌన్షిప్ ను తీర్చి దిద్ది స్థానికంగా ఉన్న మహాత్మాగాంధీ పార్కును ఎంతో అభివృద్ధి చేయడానికి పాటుబడ్డ స్థానిక పెద్దలు కే.ఎస్ రెడ్డి, ఎన్.వీ రావు, ఉత్తం కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రజనీ, వాసుదేవ రావు, ప్రదీప్ కుమార్, ఆకుల నరేష్, ఆనంద్, ప్రకాశ్ లను ఇతోచితంగా సన్మాణించుకొనడం జరిగినదని సిటిజన్స్ కౌన్సిల్ సహా కార్యదర్శి ఉపేంద్రనాథ్ రెడ్డి బొమ్ము తెలుపుతూ తత్ ద్వారా విచ్చేసిన అశేష ప్రజానీకానికి ఆనందమయం గావించి అన్ని ఏర్పాట్లలో సహకారన్ననన్దించిన షేక్ ఆరిఫు మొహమ్మద్ మరియు సమయానికి విచ్చేసి కార్యక్రమం జయప్రదం గావించిన సహచర మిత్రులందరికీ, ప్రజలఅందరికీ ధన్యవాదములు తెలియ పరచడమైనది.



# వీ.ఆర్.4 సహయోగ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి:** మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని ఆల్కాపూర్ రోడ్డు నంబర్ 4 నందు గల స్వామీ వివేకానంద పార్కులో భారత దేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వయోజన స్నేహ బృందం సభ్యులు గంగాధర్, సత్యకుమార్, నరసింహ స్వామి, రంగనాయకులు, సింగం శ్రీనివాస్, రమణ రెడ్డి, జితేందర్, సుధాకర్, విజయ్ కుమార్, రాజిరెడ్డి, బీ.ఆర్ రెడ్డి, రాము, ప్రమోద్ శర్మ, కృష్ణా వార్ల ఆధ్వర్యంలో జండా పండుగ సందర్భముగా త్రివర్ణ పతాకాలను చేత బూని పిల్లలు పెద్దలు కలసి కట్టుగా పార్కు ఆవరణ మొత్తంగా చుట్టుముట్టి భారత్ మాతాకీ జై నినాదాలతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడంలో తమ వంతు పూర్తి సహకారన్నందించిన వీ.ఆర్.4 సహయోగ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు, బోడ్డు శ్రీధర్, నారోత్తం సింగ్, తబ్రెజ్ ఉసేన్, మోహన్, నిర్మల్ చంద్ గొలెచా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం కావించినారు.

# జెండా ఆవిష్కరించిన కరిపే అనిల్ కుమార్

## ఘనతంత్ర వేడుకలు
## జెండా ఆవిష్కరించిన యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కరిపే అనిల్ కుమార్



**ఉప్పల్ ప్రజాబలం ప్రతినిధి:** వాసవీ నగర్ వీధి నెంబర్ 1, రామాంతపూర్, ఉప్పల్ అసెంబ్లీలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కరిపే అనిల్ కుమార్ వంజరి జెండా ఆవిష్కరించారు. అనం తరం స్వాతంత్ర భారతావని మొట మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగం 1950 జనవరి26నుంచిఅమల్లోకి వచ్చింది. ..కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటాము అని గణతంత్ర దినోత్సవం ప్రత్యేకత గురించి కరిపే అనిల్ కుమార్ వంజరి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేష్, శ్రీనివాస్ గుప్తా, ప్రభాకర్, కరిపే పరమేష్, సంతోష్, శ్రీనివాస్ చారి, ప్రభాకర్ గుప్తా, బండి క్రాంతి, శివ కుమార్, మురళి యాదవ్, రాము యాదవ్, శివరామ్ కృష్ణ, వీరేష్, కరిపే జనార్ధన్, భాష, రాంతేజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ వాలంటీర్ గా ఉప్పులేటి గోపిక
## కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంస పత్రం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ 27** :మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో ఆదివారం జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి గోపిక ఉత్తమ వారింటీర్ గా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పట్టణంలోని శ్రీపతి నగర్ లో వయోజన విద్యాశాఖ, సఖి లయన్స్ క్లబ్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో అక్షరాస్యత కేంద్రం మరియు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను ఏర్పాటు చేసి కోఆర్డినేటర్ గా సేవలందిస్తూ వయోజన మహిళలు విద్య నేర్చుకునేలా ప్రోత్సహించడమే కాకుండా మహిళా సాధికారత కోసం ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తున్నందుకు గాను కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వాలంటీర్ ప్రశంస పత్రం అందుకున్నారు.

# కొర్విచెల్మ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో పాటల,డాన్స్ ప్రోగ్రాం




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 27 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలోని సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయవాది కారుకూరి సురేందర్,యూత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముత్తె వేంకటేష్,సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు సెపూరి శంకర్ గౌడ్,ఉపాధ్యక్షులు మొటపల్కుకుల మల్లేష్, కార్యదర్శి కారుకూరి లచ్చయ్య,సహాయక కార్యదర్శి చింతం కొమురయ్య,కోశాధికారి చింతం లచ్చయ్య,కమిటీ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ముద్దసాని మౌళి, ముద్దసాని పెద్దయ్య, సహాయకులుగా సాయి రెడ్డి జనార్దన్ రెడ్డి,కారుకూరి బాలయ్య,మరియు గ్రామ ఉపాధ్యాయుడు చింతం రామయ్య,ముద్దసాని రామయ్య,పాల్గొని ప్రథమ బహుమతి శిరసు నరేష్,డ్యాన్స్, ఇతర బహుమానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సభ్యులు గ్రామ ప్రజలు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ప్రజావాణి
# మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 27:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలు స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (90 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్డిఒ సాంబశివరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ భావజాలం ఉన్న వారికే అవార్డు లు ఇస్తారా హాఫిజ్ మొల్సాబ్.



**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి:** మెదక్ బీజేపీ భావజాలం ఉన్న వారికే అవార్డు లు ఇస్తారా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ ప్రశ్నించారు, బండి వాఖ్యలు హాస్యాస్పదం అని అన్నారు, గద్దర్ కు పద్మ అవార్డు ఇవ్వబొమ్మనా బండి సంజయ్ వాఖ్యలను హాఫిజ్ మొల్సాబ్ ఖండించారు, తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తి పేరును ప్రతిపడిస్తే తప్పు అని కౌంటర్ ఇచ్చారు.

## కళాతోరణానికి అంతా రెడీ

వరంగల్, జనవరి 27,వరంగల్ కాకతీయ కళాతోరణం.. తెలంగాణ చరిత్రలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ అద్భుత నిర్మాణం కేవలం ఒక కట్టడం మాత్రమే కాదు.. కాకతీయ రాజవంశం ఘన చరిత్ర, కళాత్మక నైపుణ్యం, శిల్పకళా వైభవానికి నిదర్శనం. అంతటి ప్రాధాన్యం గల కాకతీయ కళాతోరణం గురించి 7 ఆసక్తికరమైన విషయాలు ఇలా ఉన్నాయి.వరంగల్ కాకతీయ కళాతోరణం.. 12వ శతాబ్దంలో కాకతీయ రాజుల కాలంలో నిర్మించారు. ఈ కళాతోరణం వరంగల్ కోటలోని శివాలయానికి ప్రవేశ ద్వారంగా ఉండేది. కాకతీయ రాజులు తమ శక్తి, సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఈ అద్భుతాన్ని నిర్మించారు. వరంగల్ కోట నాలుగు దిక్కులా ఉన్న ప్రధాన ద్వారాలను కలుపుతూ.. గణపతి దేవుడు ఖిల్లా వరంగల్ చుట్టూ 15 మీటర్ల ఎత్తయిన రాతి గోడను నిర్మించారు. ఈ గోడపై బురుజులు కూడా ఉన్నాయి. ఈ ద్వారాలను కాకతీయ కళాతోరణాలు, కీర్తి తోరణ శిల్పాలుగా పిలుస్తున్నారు. కాకతీయ కళాతోరణాలు కేవలం అలంకారం కోసం చేసిన డిజైన్ కాదు. దాని మీద కాకతీయుల పాలనా వైభవమంతా పూసగుచ్చినట్టుగా ఉంటుంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com